www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 123 | గురువారం 21, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



## డ్రగ్స్ పెడ్లర్లకు రాష్ట్ర డీజీపీ రవిగుప్తా వార్నింగ్

వార్త 2లో

# మాటల యుద్ధం



- కాళేశ్వరంపై సీఎం రేవంత్, హరీష్ రావు మధ్య హాట్ హాట్ కామెంట్స్
- కాళేశ్వరంపై వెంటనే సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందన్న ఎమ్మెల్యే హరీష్‌రావు
- హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు
- అప్పులు చేసిన విషయాన్ని అంగీకరించకుండా దబాయిస్తున్నారు
- అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చారని కాగ్ చెప్పింది" సీఎం రేవంత్

తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మధ్య మాటల యుద్ధం నడిచింది. కాళేశ్వరంపై వెంటనే సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని.. నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. కొత్త సీఎంకు విషయం అర్థం కావడానికి కొంత సమయం పడుతుందన్నారు.

2లో

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో శ్వేత పత్రం విడుదల చేసిన భట్టి



రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్వేత పత్రం విడుదల చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో భట్టి శ్వేత పత్రం విడుదల చేశారు. రోజు వారీ ఖర్చులకు కూడా అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పదేళ్లలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. ఆర్థిక అరాచకత్వాన్ని ప్రజలకు చెప్పాల్సిన భాధ్యత తమపై ఉందన్నారు.



## ఆ ఏడాదిలో 364 రోజులూ సర్‌ప్లస్‌లో ఉన్నాం..

### ఆ విషయాన్ని ఎందుకు చెప్పరు..? : హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంపై రాష్ట్ర శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో హరీశ్‌రావు ఆర్థిక మంత్రి అయిన తర్వాత పూర్తిగా సర్‌ప్లస్ దినాలు తగ్గాయని పేర్కొన్నారు. రేవంత్ చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు.



## వారణాసి నుంచి ప్రియాంక గాంధీ పోటీ..!

వార్త 2లో

## పోచంపల్లి చేనేత వస్త్రాలు అద్భుతం..



2లో

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

చేనేత పరిశ్రమతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి ఉపాధి దొరుకుతుందని, తెలంగాణ రాష్ట్రం మంచి చేనేత వస్త్రాలను అందిస్తున్నదని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. రాష్ట్రపతి భూదాన్ పోచంపల్లిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోచంపల్లి, వరంగల్, సిరిసిల్ల వస్త్రాలకు ట్యాగ్ రావడం అభినందనీయమన్నారు. పోచంపల్లి చేనేత వస్త్రాలను చూస్తే సంతోషం కలిగింది..భారత సంస్కృతి సంప్రదాయాల్లో చేనేత ఒకటని పేర్కొన్నారు.యూఎన్‌వ భూధాన్ పోచంపల్లిని ప్రపంచ గ్రామీణ పర్యాటక ప్రాంతంగా గుర్తించడం ఈ ప్రాంతానికే గర్వకారణమన్నారు.




## కొవిడ్ కొత్త వేరియంట్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక ప్రకటన

వార్త 2లో

## మహిళలకు టీఎస్ఆర్టీసీ కీలక సూచన



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం' పథకానికి మహిళా ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వస్తోందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. అయితే బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రతి మహిళా ప్రయాణికులు తప్పనిసరిగా తమ ఒరిజనల్ గుర్తింపు కార్డు చూపించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. చాలా మంది గుర్తింపు కార్డుల ఫొటో కాపీలను తెస్తున్నారని, స్మార్ట్ ఫోన్‌లలో సాఫ్ట్ కాపీలు చూపిస్తున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్, డ్రైవింగ్, తదితర గుర్తింపు కార్డులను చూపించి జీరో టికెట్లను తీసుకోవాలని మహిళలను అధికారులు కోరారు.



## మూడు నేర శిక్షాస్మృతి బిల్లులకు లోక్‌సభ ఆమోదం

వార్త 2లో



## ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూ హత్యకు కుట్ర ఆరోపణలు.. స్పందించిన ప్రధాని

వార్త 2లో




## ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే శ్వేతపత్రం విడుదల చేశాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వార్త 2లో

# మాటల యుద్ధం

## కాళేశ్వరంపై సీఎం రేవంత్, హరీష్ రావు మధ్య హాట్ హాట్ కామెంట్స్

**కాళేశ్వరంపై వెంటనే సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందన్న ఎమ్మెల్యే హరీష్‌రావు**

**హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు**

**అప్పులు చేసిన విషయాన్ని అంగీకరించకుండా దబాయిస్తున్నారు**

**అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చారని కాగ్ చెప్పింది"**

**సీఎం రేవంత్**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మధ్య మాటల యుద్ధం నడిచింది. కాళేశ్వరంపై వెంటనే సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని.. నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. కొత్త సీఎంకు విషయం అర్థం కావడానికి కొంత సమయం పడుతుందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ కింద తీసుకున్న అప్పు కేవలం కాళేశ్వరం కోసమే ఖర్చు చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు కూడా ఖర్చు చేశామన్నారు. "మీ విజ్ఞతను వినియోగించి సంపదను సమకూర్చుకోండి.. కానీ మా మీద నెపం నెట్టి తప్పించుకోకండి. రాష్ట్ర పరపతిని దిగజార్చకండి. రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేయకండి" అంటూ హరీష్‌రావు హితవుపలికారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "2014నుంచి 16వరకు హరీష్ రావు నీటిపారుదుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కేసీఆర్ చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా తొమ్మిదిన్నర ఏళ్ళు వారి కుటుంబం తప్ప మరెవరు చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 వేల కోట్లు కాదు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్‌కు రూ.97,449 కోట్లు. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత ఖర్చు చేసింది. హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. 2014కు ముందు ప్రజలు మంచినీరు తాగలేదా? బీఆర్ఎస్ వచ్చాకనే మంచినీళ్లు తాగినట్లు చెబుతున్నారు. మిషన్ భగీరథ వల్ల ఐదు వేల కోట్ల ఆదాయం వస్తుందని మభ్యపెట్టి లోన్లు తెచ్చారు. అప్పులు చేసిన విషయాన్ని అంగీకరించకుండా దబాయిస్తున్నారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చారని కాగ్ చెప్పింది" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

పెట్టారు. మెదక్ జిల్లా పూర్వ రామాయంపేట మాజీ ఎమ్మెల్యే రామన్నగారి శ్రీనివాస్ రెడ్డి మృతిపట్ల సభ సంతాపం.. ఆయన కుటుంబానికి శాసనసభ ప్రగాఢ సానుభూతి తెలిపింది. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్ రెడ్డి.. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మృతి పట్ల సభ సంతాపాన్ని తెలిపింది. ఈ ముగ్గురు మాజీ శాసన సభ్యులకు సంతాపంగా సభ 2 నిమిషాలు మౌనం పాటించింది.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో శ్వేత పత్రం విడుదల చేసిన భట్టి

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్వేత పత్రం విడుదల చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో భట్టి శ్వేత పత్రం విడుదల చేశారు. రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పదేళ్లలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. ఆర్థిక అరాచకత్వాన్ని ప్రజలకు చెప్పాల్సిన భాధ్యత తమపై ఉందన్నారు. కాగా అంతకు ముందు ఏఐఎంఎం పార్టీ ఫ్లోర్ లీడర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీ ఎన్నికయ్యారు. సీపీఐ ఫ్లోర్ లీడర్‌గా కూనంనేని సాంబశివరావులు ఎంపిక అయినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. తెలంగాణ అప్పులు రూ.6,71,757 కోట్లు అని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన శ్వేతపత్రంలో ఈ మేరకు పేర్కొంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సమయానికి అప్పులు రూ.72,658 కోట్లుగా ఉండగా పదేళ్లలో సంవత్సరానికి 24.5 శాతం చొప్పు పెరిగినట్టు పేర్కొంది. ఆదాయం రాబడిలో రుణాల చెల్లింపులు 34 శాతం, ఉద్యోగుల జీవితాలు, పెన్షన్లకు 35 శాతం కేటాయించినట్టని పేర్కొంది. కాగా.. నేడు సభ ప్రారంభమవగానే స్పీకర్ గడ్డం ప్రసాద్ సంతాప తీర్మానాలను

## ఆ ఏడాదిలో 364 రోజులూ సర్‌ప్లస్‌లో ఉన్నాం.. ఆ విషయాన్ని ఎందుకు చెప్పరు..? : హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంపై రాష్ట్ర శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో హరీశ్‌రావు ఆర్థిక మంత్రి అయిన తర్వాత పూర్తిగా సర్‌ప్లస్ దినాలు తగ్గాయని పేర్కొన్నారు. రేవంత్ చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. 2014-15లో 303 రోజులు మన రాష్ట్రం సర్‌ప్లస్ ఉండేది.. హరీశ్‌రావు ఆర్థిక మంత్రి అయిన తర్వాత పూర్తిగా సర్‌ప్లస్ దినాలు తగ్గాయని రేవంత్ అన్నారు. అది సరికాదు. సీఎంతో పాటు మంత్రులు వారికి అనుకూలంగా ఉన్న అంశాలను తీసుకుంటున్నారు. పాజిటివ్‌గా ఉన్న అంశాలను విస్మరిస్తున్నారు. 2014-15లో 303 రోజులు ఉంటే, 2015-16లో 364 రోజులు సర్‌ప్లస్ ఉన్నాం. ఆ విషయాన్ని ఎందుకు చెప్పరు. 2016-17లో 304 రోజులు, 2017-18లో 245 రోజులు, 2018-19లో 250 రోజులు సర్‌ప్లస్‌లో ఉన్నాం. ఆ తర్వాత కరోనా మహమ్మారి, పెద్ద నోట్ల రద్దు కారణంగా ఆర్థిక మాంద్యం ఏర్పడి సర్ ప్లస్ తగ్గింది. ఈ మాంద్యం ఒక్క తెలంగాణలోనే కాదు.. ప్రపంచం, దేశ వ్యాప్తంగా ఏర్పడింది అని హరీశ్‌రావు తెలిపారు.

**కచ్చితంగా సహకరిస్తాం..**

కేంద్రంతో కలవాలని సూచిస్తున్నాం. అవసరమైతే అఖిలపక్షాన్ని తీసుకెళ్లండి.. మేం కూడా వస్తాం. కేంద్రం నుంచి రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన ప్రతి పైసా తీసుకొచ్చేందుకు మేం సహకరిస్తాం. మేం మీ వెంట ఉంటాం. మీరు ప్రధాని, కేంద్ర మంత్రులను కలవండి. ఆ ప్రక్రియలో మా ఎంపీలు, మేం సహకారం అందించేందుకు కృషి చేస్తాం అని హరీశ్‌రావు తెలిపారు.

# ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే శ్వేతపత్రం విడుదల చేశాం

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తాము విడుదల చేసిన శ్వేతపత్రం ఎవరినో కించపరచడానికో, అవమానించడానికో కాదని.. ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే విడుదల చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాలను ప్రజల ముందు పెట్టామన్నారు. ఆర్‌బీఐ, కాగ్ నుంచి సమాచారం తీసుకున్నామని.. అవసరమైన చోట వాటి నివేదికల్ని కూడా శ్వేతపత్రంలో ప్రస్తావించామని ఆయన క్లారిటీ ఇచ్చారు. అర్హులైన వారికి సంక్షేమం అందించి, తెలంగాణను దేశంలోనే బలమైన రాష్ట్రంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ శ్వేతపత్రం తాము ప్రకటించిన గ్యారెంటీలను ఎగ్గొట్టడానికి కాదని.. వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకే అని తెలియజేశారు. ఆర్థిక శాఖ కార్యదర్శి సంతకం పెట్టి ఇచ్చిందే ఈ నివేదిక అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారం అప్పగించే నాటికి రిజర్వ్ బ్యాంకు వద్ద మన నిధుల నిల్వలు సగటున 303 రోజులు ఉండేవని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సగటున ఇందులో సగం రోజులు కూడా లేవని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వాస్తవాలు దాచి గొప్పలు చెప్పుకోవడం వల్లే.. ఇప్పుడు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, రోజూ అప్పు కావాలని వాళ్ల దగ్గర నిలబడాల్సి వస్తోందని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధానిని కలిసేందుకు తాను కిషన్ రెడ్డికి ఫోన్ చేశానన్నారు. స్వార్ధ రాజకీయాల కోసం కాకుండా ప్రజల కోసమే తాము ఆలోచిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని.. ప్రతి నిర్ణయానికి ముందు అఖిలపక్షం సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. వాస్తవాలు కఠోరంగా ఉన్నప్పుడు వాటిని అంగీకరించాలని సూచించారు. చివరికి మన కుటుంబ సభ్యులు తప్పు చేసినా.. ఆ తప్పుని అంగీకరించాల్సి ఒదేనని అన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్లు దుర్వినియోగం చేశారని, అబద్దాలతో వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని, ఇప్పుడేమో సత్యహరిశ్చంద్రుల్లా మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ సృష్టించిన సంపదను తనఖా పెట్టి, బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు తెచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ కూడబెట్టిన రూ.4,972 కోట్ల విద్యుత్ శాఖ ఆస్తులను బీఆర్ఎస్ తనఖా పెట్టిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రూ.13 లక్షల 72 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఇంత ఖర్చు చేసినా ప్రజలు చేసిందేమీ లేదని, పేదలకు డబుల్ బెడ్రూంలు, దళితులకు మూడెకరాలు భూమి ఇవ్వలేదన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు ఇవ్వలేదన్న ఆయన.. రాజీవ్ ఆరోగ్యశ్రీ నిధులు కూడా విడుదల చేయని పరిస్థితి నెలకొందన్నారు. సెక్రటేరియట్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. ప్రతీ నెలా మొదటి తారీఖున రావాల్సిన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వని దుస్థితి ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాను పెద్దకొడుకునని చెప్పుకున్న ఆ పెద్దమనిషి.. ఆసరా పెన్షన్లు ఇవ్వని పరిస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. నాలుగు నెలల ముందే వైన్స్ టెండర్లు వేసి ఉన్నదంతా దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని.. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా బీఆర్ఎస్ నెరవేర్చలేదని తూర్పారపట్టారు. లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నారని, ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి కడతామని మాటిచ్చారని.. కానీ ఆ హామీలేవీ పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. నిజాలు చెబితే పరువు పోతుందని అంటున్నారని.. కానీ ఊరికే ఉంటే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని.. అందుకే వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.




## డ్రగ్స్ పెడ్లర్లకు రాష్ట్ర డీజీపీ రవిగుప్తా వార్నింగ్

హైదరాబాద్ , అక్షిత ప్రతినిధి :

డ్రగ్స్ పెడ్లర్లకు రాష్ట్ర డీజీపీ రవిగుప్తా వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా.. సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఒక ట్వీట్(ఎక్స్) చేశారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో అందరం కలిసి పోరాడుదామన్నారు. పోలీసులతో కలిసి ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాల వేళ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు రవిగుప్తా డీజీపీగా బాధ్యతలు చేపట్టగా.. తాజాగా ఆయనకు పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## వారణాసి నుంచి ప్రియాంక గాంధీ పోటీ..!

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ఇండియా కూటమి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఇండియా కూటమి సమావేశమై.. బీజేపీని ఎదుర్కొనే వ్యూహాలు, ఉమ్మడి ప్రచారం, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఇదే సమావేశంలో ప్రియాంక గాంధీ పోటీ చేసే అంశంపై చర్చించినట్లు సమాచారం. వారణాసి నియోజకవర్గం నుంచి మోదీపై ప్రియాంకను పోటీకి నిలపాలని వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

## కొవిడ్ కొత్త వేరియంట్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

కరోనా వైరస్ మళ్లీ బుసలు కొడుతోంది. ఒకవైపు కొవిడ్ కేసులు పెరుగుతుంటే.. మరోవైపు కొత్త వేరియంట్ బయటపడి మరింత కలవరపెడుతోంది. కేరళలో జేఎన్.1 బయటపడిన విషయం తెలిసిందే. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త వేరియంట్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక ప్రకటన చేసింది. ఈ వేరియంట్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. జేఎన్.1 వేరియంట్ కారణంగా ప్రజారోగ్యానికి పెద్దగా ముప్పు వాటిల్లదని స్పష్టం చేసింది. జేఎన్.1ను 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్'గా వర్గీకరించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ వేరియంట్ ప్రభావం చాలా తక్కువగా ఉన్నట్లు తెలిపింది. కరోనా బీఏ.2.86 వేరియంట్ నుండి జేఎన్.1 వేరియంట్ ఉద్భవించిందని వివరించింది. అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లు జేఎన్.1తోపాటు ఇతర వేరియంట్ల నుంచి కూడా రక్షణ కల్పిస్తాయని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. కాగా, దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో గత 24 గంటల్లో 341 కొత్త కేసులు బయటపడినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. అందులో అధికంగా కేరళ రాష్ట్రంలోనే నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఒక్క కేరళ రాష్ట్రంలోనే 24 గంటల వ్యవధిలో 292 మందికి పాజిటివ్‌గా తేలింది. తాజా కేసులతో కలిపి దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య 2,311కి పెరిగింది. ఇక 24 గంటల్లో మొత్తం మూడు మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు మృతి చెందారు.

## పోచంపల్లి చేనేత వస్త్రాలు అద్భుతం.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంస

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

చేనేత పరిశ్రమతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి ఉపాధి దొరుకుతుందని, తెలంగాణ రాష్ట్రం మంచి చేనేత వస్త్రాలను అందిస్తున్నదని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. రాష్ట్రపతి భూదాన్ పోచంపల్లిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోచంపల్లి, వరంగల్, సిరిసిల్ల వస్త్రాలకు ట్యాగ్ రావడం అభినందనీయమన్నారు. పోచంపల్లి చేనేత వస్త్రాలను చూస్తే సంతోషం కలిగింది..భారత సంస్కృతి సంప్రదాయాల్లో చేనేత ఒకటని పేర్కొన్నారు.యూఎన్‌ఏ భూధాన్ పోచంపల్లిని ప్రపంచ గ్రామీణ పర్యాటక ప్రాంతంగా గుర్తించడం ఈ ప్రాంతానికే గర్వకారణమన్నారు. ప్రభుత్వం ద్వారా చేనేత కళాకారులకు మద్దతు దొరుకుతుందని, చేనేత వస్త్రాల కళను వారసత్వంగా మరొకరికి అందించడం ప్రశంసనీయమన్నారు.చేనేత రంగాన్ని కాపాడుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చేనేత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. అలాగే గ్రామీణ ప్రాంత వృత్తులను కాపాడుకోవాలని, మా ప్రాంత ప్రజలను పోచంపల్లికి తీసుకువస్తానని రాష్ట్రపతి పేర్కొన్నారు. కాగా, శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ఆమె.. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పోచంపల్లికి వెళ్లారు. ముందుగా పట్టణంలోని టూరిజం సెంటర్, ఆచార్య వినోబాబావే భవనానికి వెళ్లిన రాష్ట్రపతి.. భూదాన ఉద్యమకారులైన వినోబాబావే, వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం వినోబాబావే భవనంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. పోచంపల్లి టై అండ్ డై, ఇక్కత్ చీరెలను తయారీని పరిశీలించారు. అంతకు ముందు అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

## మూడు నేర శిక్షాస్మృతి బిల్లులకు లోక్‌సభ ఆమోదం

హైదరాబాద్ : బ్రిటిష్ హయాం నుంచి అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్ యాక్ట్) స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు రూపొందించిన మూడు నేర శిక్షాస్మృతి బిల్లులకు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలిపింది. అనంతరం మూజువాణి ఓటింగ్ చేపట్టి ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ఈ మూడు చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య (బీఎస్).. పేరుతో మూడు కొత్త బిల్లులను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో తొలిసారి ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. అయితే, వీటిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో తాజా శీతాకాల సమావేశాల్లో వీటిని కేంద్రం వెనక్కు తీసుకుంది. ఆ తర్వాత వీటిలో మార్పులు చేసి.. 'భారతీయ న్యాయ (రెండో) సంహిత', 'భారతీయ నాగరిక్ సురక్షా (రెండో) సంహిత', 'భారతీయ సాక్ష్య (రెండో)' బిల్లులను మళ్లీ ప్రవేశపెట్టారు. ఈ మూడు బిల్లులను దిగువ సభ ఆమోదించడంతో వాటిని రాజ్యసభకు పంపనున్నారు. ఈ శీతాకాల సమావేశాల్లోనే వీటిని ఆమోదించుకోవాలని కేంద్రం ఆశిస్తోంది. ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి సంతకంతో ఈ బిల్లులు చట్టంగా మారనున్నాయి.

## ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూ హత్యకు కుట్ర ఆరోపణలు..

**స్పందించిన ప్రధాని మోదీ**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిక్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో కుట్ర చేసినట్లు భారతీయులపై వచ్చిన అభియోగాలపై తొలిసారి ప్రధాని మోదీ స్పందించారు. భారత దేశ పౌరులు ఇతర దేశాల్లో మంచి లేదా చెడు చేసినట్లు ఇతరులు మనకు సమాచారం ఇస్తే దానిపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అదే సమయంలో భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలతో ముడిపెట్టడం భావ్యం కాదని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఒక అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ముఖాముఖిలో ఓ ప్రశ్నకు సమాధానంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత దేశ పౌరులు ఇతర దేశాల్లో ఏదైనా చేసినట్లు సమాచారం వస్తే దానిపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. చట్టానికి లోబడి పాలన చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అదేవిధంగా భారత్‌కు వ్యతిరేకంగా కొన్ని ఉగ్రవాద గ్రూపులు విదేశాల్లో కార్యకలాపాలు నిర్వహించడం ఆందోళనకరం. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో వారు హింసను ప్రేరేపిస్తున్నారు. ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలను భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టడం భావ్యం కాదు. ఎంతోకాలంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షికంగా బలమైన సంబంధాలు ఉన్నాయి" అని ప్రధాని మోదీ అన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి..

అదిలాబాద్/అక్షిత బ్యూరో

18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ విశ్వబోధి గాయక్వాడ్ అన్నారు ఈ సందర్భంగా ఎన్నికల సంఘం మరోసారి అవకాశం ఇచ్చినందున 18ఏళ్లు నిండిన యువతి యువకులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. అలాగే గ్రామాలలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ తమ గ్రామాలలో 18 ఏళ్లు నిండిన వారిని గుర్తించి వారికి ఓటు హక్కు నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.

# కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవి యాదవులకే ఇవ్వాలి



**చేర్యాల,డిసెంబర్ 20 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ పదవిని యాదవులకే ఇవ్వాలని అఖిల భారత యాదవ మహాసభ చేర్యాల మండల ఉపాధ్యక్షుడు తాటికొండ శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం ఒకటని అన్నారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ పదవిని,గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ మల్లికార్జున స్వామి కనుక,ఈ దేవస్థానం చైర్మన్ పదవిని యాదవులకే కేటాయించి,యాదవ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరమ శేఖర్,రాజు, నవీన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలి

## నార్కట్ పల్లి డిపో మేనేజర్ కు వినతి పత్రం అందచేసిన ప్రజా ప్రతినిధులు




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నార్కట్ పల్లి డిపో పరిధి నుండి రామన్నపేట నుండి వేములకొండ వరకు వెళ్ళే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని కోరుతూ నార్కట్ పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ,సూపరిండెంట్ నరసింహ గార్లకు వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ నీర్నేముల, లక్ష్మాపురం సర్పంచ్ లు ముత్యాల సుజాత,ఉప్పు ప్రకాష్ లు వినతిపత్రాలు అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములకొండ బస్సు వల్ల ఉదయం వేళలో వేములకొండ లక్ష్మాపురం,శోభనాద్రిపురం,నీర్నేముల గ్రామాల విధ్యార్థిని, విద్యార్థులు మరియు ప్రయాణికులకు ఎందగానో ఉపయోగ కరంగాఉండేదని గత కొన్ని సంవత్సరాలుగా బస్సు రాకపోవటంతో కళాశాలలకు వెళ్ళే విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఏర్పడి రోజుకు 50 రుపాయల నుండి 100 రూపాయలు వెచ్చించి ఆటోలలో ఇతర ప్రయివేటు వాహనాలలో కళాశాలలకు వెళ్ళవలసి వస్తుందని డబ్బులు లేని రోజు కళాశాలకు రానటువంటి పరిస్థితులు ఏర్పడినాయని అన్నారుగతంలో వేములకొండ నుండి వైదరాబాద్ కు వెళ్ళే బస్సు వల్ల మండలంలోని ప్రయాణీకులతో పాటు చేనేత కుటుంబాలకు చెందిన కుటుంబాలు వారి జీవనోపాధి కొరకు పోచంపల్లి,హైదరాబాద్ కు చేనేత వస్త్రాలను ఎగుమతి చేసుకొని జీవనం సాగించే వారని విధ్యార్థులకు,ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే వేములకొండ హైదరాబాద్ బస్సును పునరుద్దరణ చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారువారి వెంట శోభనాద్రిపురం వార్డు సభ్యులు ఎండి రషీద్,సంతోష్ రెడ్డి తదితులు ఉన్నారు.

# ఎల్.ఐ.సి. ఉద్యోగులు, అధికారుల నిరసన

అదిలాబాద్ /అక్షిత బ్యూరో


అదిలాబాద్ భోజన విరామ సమయంలొ భారతీయ జీవిత బీమా సంస్థ శాఖ కార్యాలయం ఆదిలాబాద్ ఆవరణంలో ఉద్యోగుల, అధికారుల అంశాలపై ఎల్ ఐ సి యాజమాన్య ఏకపక్ష వైఖరిని వ్యతిరేకిస్తూ ఎల్ ఐ సి ఉద్యోగులు,అధికారులు నిరసన ప్రదర్శనలు చేపట్టినారు. ఈ సంధర్భంగా ఎల్ ఐ సి జాయింట్ ఫ్రంట్ ఆదిలాబాద్ శాఖ కన్వీనర్ దౌలత్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల వేతన సవరణ చర్చలు వెంటనే ప్రారంభించాలని, నూతన పెన్షన్ పథకం కవర్ అవుతున్న ఉద్యోగులకు యాజమాన్యం చెల్లించే కాంట్రిబ్యూషన్ 10 నుండి 14 శాతానికి పెంచాలని, అన్ని క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం నాయకులు క్రిష్ణ, శ్యాంరావు,సి.హెచ్.శోక్ కుమార్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎ.వి. ఎస్. సుధాకర్, వికాశాధి కారుల సంఘం నాయకులు భాస్కర్,రవికిరణ్, వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు గణేష్, నసీరుద్దీన్, నీలానంద్, జగదీశ్వర్, సుమంత్ కుమార్, శ్రీనాథ్, సాయి క్రిష్ణా, ఫహీం సిద్దిక్, చంద్ర శేఖర్, పాల్గొన్నారు.



# దిక్కులేని సమాచార హక్కు!

దేన్నయినా సరే, పీకి పాకం పెట్టడమంటే రాజకీయ నాయకులకు మహా ఇష్టం. ముఖ్యంగా జనానికి కాస్త మేలు చేసే విధానాలూ చట్టాల అంతు చూడకుండానైతే నేతలకు నిద్రపట్టదు. దానికి ఉదాహరణ... సమాచార హక్కు చట్టానికి పట్టిన దుర్గతే! ప్రజాస్వామ్య ప్రభుత్వాలేవీ రహస్యంగా పనిచేయకూడదు. దేశ రక్షణ వంటి కొన్ని అంశాల గురించి తప్ప సాధారణ పాలనా వ్యవహారాలకు సంబంధించిన అన్ని వివరాలనూ ప్రజలకు చెప్పితీరాలి. ఏమి చేస్తున్నారు, ఎలా చేస్తున్నారు, ఏమి చేయబోతున్నారనే సమాచారాన్ని పాలకులు కచ్చితంగా జనానికి అందించాలి. అందుకు వీలుకల్పిస్తూ ఆవిర్భవించిందే సమాచార హక్కు(ఆర్టీఐ) చట్టం. పద్దెనిమిదేళ్ల క్రితం పురుడుపోసుకున్న ఆ శాసనం- మొదట్లో కొన్నాళ్ల పాటు కాస్త పద్ధతిగానే అమలైంది. ఎన్నో అవినీతి బాగోతాలను అది బట్టబయలు చేసింది. దెబ్బకు పార్టీలకు అతీతంగా పాలకులందరికీ స.హ.చట్టం కంటగింపు అయ్యింది. పైకి పోసుకోలు కబుర్లు చెప్పేవారే కానీ, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే నాయకులు నేడు అరుదైపోయారు కదా. అటువంటి వారికి ఆర్టీఐ అంటే కడుపులో మంట ఎక్కువైంది. ప్రజలకు అన్నీ తెలిసిపోతే తమ కూసాలెక్కడ కదిలిపోతాయోనన్న భయం పుట్టింది. నేతలకు తోడుదొంగలైన అధికారులకూ ఆర్టీఐ జడుపు జ్వరం పట్టుకుంది. అంతే- స.హ.చట్టాన్ని సర్వనాశనం చేసే దుర్మార్గ ప్రయత్నాలు దేశవ్యాప్తంగా జోరందుకున్నాయి. ప్రజల సమాచార హక్కుకు సర్కారీ సంకెళ్లు బిగుసుకున్నాయి. ఆకాశగంగ దివి నుంచి పాతాళానికి పతనమైనట్లు- ఆర్టీఐ చట్టం అమలు క్రమంగా పడకేస్తూ నేడు పూర్తిగా సమాధి స్థితికి చేరింది!

ఆయువుపట్టు మీద కొడితే ఎంతటి వారైనా విలవిల్లాడిపోతారు. సమాచార హక్కు చట్టాన్నీ ప్రభుత్వాలు అలాగే దారుణంగా దెబ్బతీశాయి. ఆర్టీఐ శాసనానికి ప్రాణాధారమైనవని సాక్షాత్తు సర్వోన్నత న్యాయస్థానమే అభివర్ణించిన సమాచార కమిషన్లను సర్కార్లు నిర్వీర్యం చేశాయి. అడిగిన సమాచారాన్ని ఇచ్చేందుకు అధికారులు మొండికేస్తే- ప్రజలు కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లను ఆశ్రయిస్తారు. అలా దాఖలయ్యే రెండో అప్పీళ్లు ఫిర్యాదులను విచారించి, సర్కారీ యంత్రాంగం నుంచి జనానికి సమాచారం ఇప్పించడం కమిషన్ల కర్తవ్యం. ఆర్టీఐ చట్ట నిబంధనలను బుట్టదాఖలు చేసే అధికారులపై జరిమానా కొరడా ఝళిపించడమూ వాటి పనే. అంతటి కీలకమైన కమిషన్లు ఖాళీ అయితే- 'మా సమాచార హక్కును కాలరాస్తున్నార'ంటూ అధికారులపై ప్రజలు ఎవరికి ఫిర్యాదు చేయగలరు? ఆ అవకాశం వారికి లేనప్పుడు ఇక వచ్చిన దరఖాస్తులను వచ్చినట్లు తిరగ్గొట్టే సర్కారీ సిబ్బందిపై ఈగైనా వాలదు. ప్రభుత్వ దస్త్రాల్లో దాగిన అక్రమాలు కాదు కదా, వాటి ఆనుపానులు కూడా బయటికి రావు. అందుకోసమే న్యాయపాలిక గట్టిగా మొట్టికాయలు వేస్తున్నా- సమాచార కమిషనర్ల నియామకాలను సర్కార్లు పేరపెడుతున్నాయి!ఝూర?ండ్ ప్రధాన సమాచార కమిషనర్(సీఐసీ) పదవి 2019 నవంబర్లో ఖాళీ అయ్యింది. దరిమిలా అక్కడ మిగిలిన ఏకైక కమిషనర్ తాత్కాలిక సీఐసీ అయ్యారు. ఆయన పదవీ కాలమూ 2020 మే నెలలో ముగిసిపోయింది. ఆనాటి నుంచి ఆ రాష్ట్ర కమిషన్ ఖాళీగా పడి ఉండి... సమాచార హక్కు చట్టాన్ని వెక్కిరిస్తోంది. త్రిపురలో కూడా 2021 జులై నుంచి సమాచార కమిషనర్లు ఎవరూ లేరు. తెలంగాణలోనూ దాదాపు పది నెలలుగా అదే దుస్థితి! స.హ.చట్టం ప్రకారం- కేంద్రంలో, ప్రతి రాష్ట్రంలో ప్రధాన సమాచార కమిషనర్తో పాటు పది మందికి మించకుండా కమిషనర్లు ఉండాలి. ప్రస్తుతం కేంద్ర సమాచార కమిషన్లో సీఐసీతో పాటు ఇద్దరంటే ఇద్దరే కమిషనర్లు పనిచేస్తున్నారు. బిహార్లో ఒకేఒక్క కమిషనర్ తప్ప ఇంకెవరూ లేరు. ఒడిశా, పశ్చిమ్ బెంగాల్ కమిషన్లలో ముగ్గురుబీ ఏపీ, కర్ణాటకలో అయిదుగురు చొప్పునే ఉన్నారు. ఇలా కమిషనర్లు లేక విచారణలు జరగక రెండో అప్పీళ్లు, ఫిర్యాదులు విపరీతంగా పెండింగ్లో పడుతున్నాయి. సతర్క్ నాగరిక్ సంఘటన్ సంస్థ నివేదిక ప్రకారం- ఈ ఏడాది జూన్ నెలాఖరు నాటికి దేశవ్యాప్తంగా 27 కమిషన్లలో 3.21లక్షలకు పైగా కేసులు అపరిష్కృతంగా మూలుగుతున్నాయి. పారదర్శకంగా పరిపాలిస్తూ, ప్రజలకు జవాబుదారీగా మెలగాల్సిన ప్రభుత్వాలు- జనం కళ్లుగప్పి చీకటి బాగోతాలకు తెగబడుతున్నాయి. సమాచార కమిషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి తమ పబ్బం గడుపుకొంటున్నాయి!సమాచార కమిషనర్ల పోస్టులు ఖాళీ కావడానికి ఒకటి రెండు నెలల ముందే కొత్తవారి ఎంపిక ప్రక్రియ ప్రారంభం కావాలని సుప్రీంకోర్టు ఏనాడో తీర్పిచ్చింది. ఎవరి మాటా వినని మొండిరాజుల్లా ప్రవర్తిస్తున్న పాలకులు- 'సుప్రీం' ఉత్తర్వులనూ బుట్టదాఖలు చేస్తున్నారు. దానిపై న్యాయపాలిక ఇటీవల స్పందిస్తూ- కమిషనర్ల నియామకాల్లో ప్రభుత్వాల వైఫల్యం కారణంగా ఆర్టీఐ చట్టం నిర్జీవమవుతోందని ఆవేదన వెలిబుచ్చింది. సత్వరం పోస్టుల భర్తీ చేపట్టాలని కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలనూ అది ఆదేశించింది. మొద్దు రాతిచిప్పలకు పర్యాయపదాలైన ప్రభుత్వాలకు అది చెవికెక్కుతుందా? కమిషనర్ల నియామకాలను తప్పక చేపట్టాల్సి వస్తే- ప్రభుత్వాలు ఇంకో దొంగదారిని అనుసరిస్తున్నాయి. వృత్తి జీవితాంతం సర్కారీ సేవలోనే గడిపిన విశ్రాంత అధికారులు, తమ అడుగులకు మడుగులొత్తే వ్యక్తులనే ఎక్కువగా కమిషనర్లుగా కొలువుతీరుస్తున్నాయి. తమ రాజకీయ యజమానులకు ఇబ్బందేమీ రాకుండా భయభక్తులతో విధులు నిర్వర్తిస్తున్న వారు- స.హ.చట్టానికి వెన్నుపోటు పొడుస్తున్నారు. 2022 జులై నుంచి 2023 జూన్ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 27 సమాచార కమిషన్లు దాదాపు 2.15 లక్షల కేసుల్లో ఆదేశాలు జారీచేశాయి. వాటిలో 8074 కేసుల్లోనే అవి సంబంధిత అధికారులకు జరిమానాలు విధించాయి. అంటే సగటున వందకు నాలుగు సందర్భాల్లో కూడా అవి ఆర్టీఐ విఘాతకులకు తగిన శిక్షలు విధించడం లేదు. క్రమం తప్పకుండా వార్షిక నివేదికలను ప్రచురించాలన్న చట్ట నిబంధనకూ కమిషన్లు నిలువు పాతరేస్తున్నాయి!సమర్థులూ అధికారపక్షాలతో అంటకాగని వారు, భిన్న రంగాలకు చెందిన ప్రజ్ఞావంతులు కమిషనర్లు అయితేనే స.హ. దరఖాస్తుదారులకు న్యాయం జరుగుతుంది. ఆ మేరకు కమిషనర్ల నియామక విధివిధానాలు మారాలి. ఎంపికలు నిష్పాక్షికంగా సకాలంలో పూర్తికావాలి. ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందన్నది భారతీయుల విశ్వాసం. అలాగే వ్యవస్థలను రక్షించుకుంటేనే- అవి మనల్ని రక్షించగలవు. ప్రజలతో పాటు పాలకులకూ ఆ విషయం అవగతమైతేనే- దేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టగలుగుతుంది!






**ముత్యాల రమేష్**
**స్వేరో జర్నలిస్ట్**
**సామాజిక కార్యకర్త**

# స్మార్ట్ కిడ్జ్‌లో వైజ్ఞానిక ప్రపంచం



**-ఇన్స్పైర్ ను ప్రారంభించిన డీఈవో సోమశేఖర్ శర్మ**
**- అణువు నుంచి అంతరిక్షం దాకా 200కు పైగా నమూనాల ప్రదర్శన**
**- ఇన్స్పైర్ ను పర్యవేక్షించిన కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య డైరెక్టర్ సుకన్య**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం ఇన్స్పైర్ ఎక్స్పోలో వైజ్ఞానిక ప్రపంచం ఆవిష్కృతమైంది.అణువు నుంచి అంతరిక్షం దాకా విద్యార్థుల సృజనకు దర్పణం పడుతూ 200 కు పైగా సైన్స్ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ ఇన్స్పైర్ ఎక్స్పో ను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ప్రారంభించారు.పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఈఓ సోమశేఖర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులను విజ్ఞాన పరంగా నిత్యం ప్రేరణ కల్పించాలని కోరారు. పాఠశాలలో చదివిన అంశాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసినట్లు అవుతుందన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులను విజ్ఞాన పోటీ ప్రపంచంలో ముందుండేలా తీర్చిదిద్దాలని కోరారు.ఈ ఇన్స్పైర్లో చిన్నారులు వివిధ అంశాలపై ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభకు దర్పణం పడుతున్నాయన్నారు.స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు సైన్స్ నమూనాల గురించి అనర్గళంగా ఆంగ్లంలో వివరించడం పాఠశాల ఉత్తమ విద్యా విధానాన్ని తెలియజేస్తుందని వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పోను నిర్వహిస్తూ విద్యార్థుల సృజనను వెలికితీస్తున్నామని తెలిపారు.చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక ఒలంపియాడ్ లు సైన్స్ ఎక్స్పో స్కూల్ డే లు పిక్నిక్ ల నిర్వహణ పర్వదినాలు మహనీయుల ఉత్సవాలు నిర్వహించడం తదితర విభాగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో నరుకుల శ్రీనివాస్ పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ ఇన్స్పైర్లో లో గణితం ఫిజిక్స్ కెమిస్ట్రీ బలాజికల్ సైన్స్ అంతరిక్ష యానం తదితర విభాగాలలో 200కు పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు.స్మార్ట్ విలేజ్ గగన్ యానం సోలార్ ఎనర్జీ నీటి పారుదల వ్యవస్థ కాలుష్య నివారణ బయో సైన్స్ మానవ శరీరం గుండె చప్పుడు జీర్ణ వ్యవస్థ ట్రాఫిక్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ ట్రాఫిక్ సాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవసాయ పరికరాలు మార్కెటింగ్ వ్యవస్థ, ఫుడ్ జోన్ కోర్ట్ తదితర ఎగ్జిబిట్స్ ప్రత్యేకతను సంతరించుకున్నాయి.



# పల్లె వెలుగు బస్ ఎక్కడ ?

## పల్లెల్లో కనిపించని పల్లె వెలుగు బస్సులు
## ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామీణ విద్యార్థులు, ప్రజలు




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

పల్లెలో నివసించే ప్రజల రవాణా సౌకర్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం పల్లె వెలుగుల పేరుతో ప్రవేశపెట్టిన ఆర్టీసి బస్సులు పల్లెల్లో కనిపించడం లేదని, పట్టణాలకే పరిమితమై పల్లెల్లో రవాణా సౌకర్యం అస్తవ్యస్తంగా మారిందని గ్రామీణ ప్రజలు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం బస్సు సౌకర్యం లేని గ్రామీణ ప్రాంతాలను పరిశీలించి. పల్లెల్లో పల్లె వెలుగు బస్సులను ప్రయాణించే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బస్సు సౌకర్యం గ్రామీణ ప్రాంత మహిళలకు పూర్తిస్థాయిలో అందించే విధంగా చూడాలని రామన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు.

# నూతన ఎస్ఐ ని కలిసిన మాల మహానాడు నాయకులు

చేర్యాల,డిసెంబర్ 20 అక్షిత ప్రతినిధి: చేర్యాల పోలీస్ కార్యాలయంలో నూతన ఎస్ ఐ గా దామోదర్ పదవి బాధ్యతలు చేపట్టి న సందర్భంగా,బుధవారంమాల మహానాడు చేర్యాల పట్టణ అధ్యక్షుడు పుట్టరాజు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల జిల్లా అధ్యక్షుడు బుట్టి బిక్షపతి, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య,షెడ్యూలు కులాల మండల అధ్యక్షుడు కాటం శ్రీనివాస్,నాయకులు కల్లాటి సురేష్, బర్గల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# సింధూ నాగరికత చిక్కుముడి వీడేనా?

ప్రాచీన భారత చరిత్ర చిక్కుముడి విప్పలేని పొడుపు కథలా చరిత్రకారులను ఊరిస్తున్నది. నిగూఢ రహస్యంగా పరస్పర విరుద్ధ కథనాలు ఇప్పటికీ వినిపిస్తుంటాయి. ఆర్యులు భారతదేశ మూలవాసులు కారనీ మ్యాక్స్ ముల్లర్ తదితర పాశ్చాత్య చరిత్రకారులు చెప్తుంటారు. మధ్య ఆసియాలోని ఖజకిస్థాన్ ప్రాంతం నుంచి క్రీస్తు పూర్వం 1600 సంవత్సరంలో ఆర్యులు మన దేశానికి వచ్చి సింధూ నాగరికతను ధ్వంసం చేశారని ముల్లర్ వ్యాఖ్యానించారు. మొఘలులు, బ్రిటిష్ వారు కూడా ఆర్యుల మాదిరిగానే వచ్చి భారతీయులకు నాగరికతను నేర్పించారని బ్రిటిష్ సామ్రాజ్యవాద చరిత్రకారులు ప్రచారం చేశారు.



బాలగంగాధర్ తిలక్, శ్రీఅరవిందుడు, అంబేద్కర్ వంటి జాతీయవాదులు సింధూ నాగరికత ఆర్య దురాక్రమణ సిద్ధాంతం తప్పని చెప్పారు. మార్క్సిస్ట్ చరిత్రకారులు ఆర్యుల ఆక్రమణ సిద్ధాంతాన్ని సమర్థించి దాన్ని వర్గ పోరాటాల చరిత్రగా కుదించివేశారు. చరిత్ర అంటే గతంలో ఏం జరిగి ఉంటుందో అని మనం ఊహించుకునేది కాదు. గతంలో వాస్తవంగా ఏం జరిగిందో వైజ్ఞానికంగా నిర్ధారించుకొన్నదే అసలైన చరిత్ర. దానికి అనవసర గొప్పలు, లేని లొసుగులు ఆపాదిస్తూ తమ సైద్ధాంతిక చత్వారాన్ని అంటగట్టడం తప్పు.ప్రముఖ ఫ్రెంచ్ రచయిత, చరిత్రకారుడు ఫ్రాన్స్వా గోటే రచించిన 'ఆన్ ఎంటైర్లీ న్యూ హిస్టరీ ఆఫ్ ఇండియా' గ్రంథంలో నూతన శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణల ఆధారంగా సింధూ నాగరికతపై స్పష్టత ఇచ్చారు. పారిస్‌లో జన్మించిన ఫ్రాన్స్వా గోటే ప్రముఖ ఫ్రెంచ్ దినపత్రిక లె ఫిగారో దక్షిణ ఆసియా విలేకరిగా పని చేశారు.

బ్రిటిష్ పురాతత్వ పరిశోధకుడు అలెగ్జాండర్ కన్నింగ్ హామ్ 1853లో హరప్పా ప్రాంతంలో తవ్వకాలు జరిపి సింధూ నాగరికతను వెలుగులోకి తీసుకొచ్చారు. 1920లో జాన్ మార్షల్ ఈ పరిశోధనలు చేపట్టగా, తర్వాత వాటిని భారతీయ పురాతత్వ పరిశోధకులు బీబీ లాల్ తదితరులు కొనసాగించారు. ఇటీవల సింధూ నది నుంచి గుజరాత్ వరకు ఈ నాగరికతకు చెందిన నూటికి పైగా పురాతన కట్టడాలు, అవశేషాలను కనుగొన్నారు. అమెరికన్ ఆర్కియాలజిస్టు గ్రెగొరీ ఎల్ పొసెల్ సుమారు 2,600 పురాతన హరప్పా ఆవాసాలను, పురాతన నగరాలు, పట్టణాలు, ఆరాధన, వాణిజ్య వస్తువులను వెలికితీశారు. సింధూ నాగరికత పది లక్షల కిలోమీటర్ల కన్నా ఎక్కువ విస్తీర్ణంలో వ్యాపించి ఉండేదని ఒక అంచనా.ఈ నాగరికత విస్తీర్ణం ప్రాచీన మెసొపొటేమియన్, ఈజిప్టు నాగరికత మొత్తం విస్తీర్ణం కంటే ఎక్కువ. ఫ్రెంచ్ ఆర్కియాలజిస్టు జీన్ ఫ్రాన్స్వా జారిజ్ క్రీస్తు పూర్వం 7,000 కాలానికి చెందిన హరప్పా ఆవాసాలను కనుగొన్నారు. ఈ నాగరికత ప్రదేశ విస్తృతిని దృష్టిలో ఉంచుకొని దీనిని సింధూ సరస్వతి నాగరికతగా పిలవడం సమంజసమని సింధూ నాగరికతపై నిపుణుడైన ప్రముఖ పాకిస్థాన్ ఆర్కియాలజిస్టు ప్రొఫెసర్ అహ్మద్ హసన్ డానీ అభిప్రాయపడ్డారు. ప్రాచీన కాలంలో సరస్వతి, సింధూ నదులు సుమారు 300 కిలోమీటర్ల పొడవున ప్రవహించేవి. సింధూ నాగరికత ప్రస్తుత హర్యానా, రాజస్థాన్ వరకు విస్తరించి ఉన్నది. వేదాలు, ఇతిహాసాలలో సైతం సరస్వతి నది ప్రస్తావన ఉన్నది. నదీ ప్రవాహ గతిని మార్చుకున్న వైనాన్ని వాటిలో వివరించారు. ఆధునిక ఉపగ్రహ చిత్రాలు సైతం సరస్వతి నది పుట్టుక, అంతరించిన విధానాన్ని రుజువు చేశాయని ఫ్రాన్స్వా గోటే అంటారు.సింధూ సరస్వతి నాగరికతలోని పశుపతి (శివుని) ముద్రికలు, మాతృమూర్తులు, యోని పూజలు, స్వస్తిక, యోగాసనాల ముద్రలు, అగ్నిగుండాల అవశేషాలు పరిశీలిస్తే ఇప్పటికీ మనదేశంలో అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్న హిందూ పూజా విధానాలు గుర్తుకువస్తాయి. ఆనాటి గాజులు ధరించే విధానం, సింధూరం దిద్దుకునే పద్ధతి, చేతులు జోడించి నమస్కరించే విధానం, చదరంగం, వైకుంఠపాళి వంటి ఆటలు ఈ నాటికీ మన దేశంలో ప్రాచుర్యంలో ఉన్నాయి. హరప్పా, మొహెంజొదారో వాసుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రస్తుతం హిందువులు పాటించే సంప్రదాయాల కంటే భిన్నమైనవని చెప్పలేమని మొహెంజొదారో ఆర్కియాలజీ నిపుణుడు మార్షల్ వ్యాఖ్యానించారు.వేదాలు, ఇతిహాసాలలో ఆర్యుల ఆక్రమణల ప్రస్తావన లేదు. ఆర్యుల ఆక్రమణ సిద్ధాంతం మిథ్య అంటూ అమెరికన్ ఆర్కియాలజీ నిపుణుడు జార్జ్ ఎఫ్ డేల్స్ తీర్మానించారు. మొహెంజొదారో నాగరికత అంత్యదశలో సైతం ఎక్కడా విధ్వంసం, యుద్ధా ల ఆనవాళ్లు లేవు. హరప్పా, మొహెంజొదారోల్లో విస్తృతమైన తవ్వకాలు జరిపినప్పటికీ ఎక్కడా సైనికులు, యుద్ధ సంబంధిత ఆనవాళ్లు కనిపించలేదు.అందువల్ల ఈ ప్రాంతాల్లో ఆర్యులు దురాక్రమణ చేసి వారి నాగరికతను ధ్వంసం చేశారని చెప్పడానికి రవ్వంత రుజువులు లేవని డేల్స్ స్పష్టం చేశారు. ఫ్రెంచ్ ఆర్కియాలజిస్ట్ జీన్ మారీ కసల్ ఆర్యుల ఆక్రమణ సిద్ధాంతాన్ని ఖండించారు. ప్రత్యేక ఆర్య జాతి ఉందని చెప్పడానికి తార్కాణాలు లేవని ఆయన చెప్పారు. హరప్పాలో లభించే వస్తువులు, ఆయుధాలకు భిన్నమైనవి ఎక్కడా లభించలేదని స్పష్టం చేశారు.మొహెంజొదారో తవ్వకాలలో లభించిన అస్థికలపై ప్రముఖ మానవ విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్ఆర్ వాలింబ్ జరిపిన జన్యు పరిశోధనల్లో ఆర్య, సింధూ నాగరికుల మధ్య ఎలాంటి జన్యుపరమైన తేడాలు లేవని తేలింది. అలనాటి హరప్పా వాసులు, ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న ప్రజల జన్యు వారసత్వం అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నదని స్పష్టమైంది.

## ఎవరినీ నొప్పించాలని భావించలేదు : టిఎంసి ఎంపి కళ్యాణ్ బెనర్జీ



న్యూఢిల్లీ :

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ పట్ల తనకు చాలా గౌరవం వుందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కళ్యాణ్ బెనర్జీ బుధవారం పేర్కొన్నారు. మిమిక్రీ అనేది ఓ కళ అని, ఎవరినీ నొప్పించాలని భావించలేదని అన్నారు. తనకు రాజ్యసభ చైర్మన్ పట్ల గౌరవం వుందని అన్నారు." రాజ్యసభ, లోక్‌సభ అనే విషయం ఎక్కడా ప్రస్తావించలేదు. కేవలం పార్లమెంటు అనుకరణ మాత్రమే జరిగింది. ఇది ఆయనను బాధపెట్టినట్లు భావిస్తే.. నేనేం చేయలేను. " అని అన్నారు. వాస్తవంగా రాజ్యసభలో ధన్‌ఖర్ ఆవిధంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. 2014-2019 మధ్య కాలంలో ప్రధాని మోడీ కూడా లోక్‌సభలో మిమిక్రీ చేశారని, కానీ ఆ విషయాన్ని ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదని అన్నారు. ఆ వీడియో కూడా ఉందని చెప్పారు.మంగళవారం పార్లమెంట్ వెలుపల టిఎంసి ఎంపి కళ్యాణ్ బెనర్జీ జగదీప్ ధన్‌ఖర్‌ను అనుకరిస్తుండగా.. రాహుల్ గాంధీ వీడియో తీసిన ఘటన వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనను రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖర్ సహా ప్రధాని మోడీ ఖండించారు.

## 9వ రోజు కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

యంత్రాంగం : అంగన్వాడీ కార్యకర్తల రాష్ట్ర వ్యాప్త సమ్మె 9వ రోజు (బుధవారం) కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో అనేక చోట్ల అంగన్వాడీ కార్యకర్తలు పసిపిల్లలతో ర్యాలీ పాల్గొన్నారు. రోడ్లపై భిక్షాటన చేపట్టారు. వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ కేంద్రాలను తాళాలు పగలగొట్టినా, బెదిరింపులకు గురిచేసినా, రాజకీయ ఒత్తిడిలు చేస్తున్న సడలని సంకల్పంతో సమ్మెను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద 9వ రోజు సమ్మె కార్యక్రమం కొనసాగుతుంది. దానిలో భాగంగా అంగన్వాడీ వర్క్స్ అండ్ హెల్పర్స్ అండ్ మినీ వర్క్స్ అందరు కలిసి ఒంటికాళ్ళు పై నిరసన వ్యక్తం చేశారు.

# 2024లో 10% ర్యాలీ

## స్టాక్ మార్కెట్‌పై హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ అంచనా ప్రతీ రంగం నుంచి స్టాక్స్‌ను ఆచితూచి ఎంచుకోవాలని ఇన్వెస్టర్లకు సూచిస్తున్న నిపుణులు

న్యూఢిల్లీ,

భారత స్టాక్ మార్కెట్ వచ్చే 2024లో 10 శాతంవరకూ ర్యాలీ చేస్తుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ తాజాగా అంచనా వేసింది. గత ఏడాదికాలంగా 17 శాతం పెరిగిన నిఫ్టీ 2024 సంవత్సరాంతానికి మరో 8-10 శాతం లాభపడుతుందని భావిస్తున్నట్టు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ రిటైల్ రీసెర్చ్ హెడ్ దీపక్ జసాని తెలిపారు. మంగళవారం నిఫ్టీ 21,453 పాయింట్ల వద్ద ముగిసింది. ఇటీవలి వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలు సాధించినందున కేంద్రంలో సైతం బీజేపీ అధికారాన్ని నిలుపుకుంటుందన్న అంశాన్ని ఇన్వెస్టర్లు ప్రైసింగ్ చేసుకుంటున్నారని, ఈ కారణంగా వచ్చే లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రభావం మార్కెట్‌పై పరిమితంగా ఉంటుందని కంపెనీ ఎండీ, సీఈవో ధీరజ్ రెల్లి చెప్పారు. ఎన్నికల ఫలితాల గురించి ఆందోళనచెందకుండా, మార్కెట్‌ను ప్రభావితం చేసే ఇతర అంశాల్ని గమనించాలన్నారు. కొత్త ఏడాది ద్వితీయార్థంలో ద్రవ్యోల్బణం 2.5 శాతానికి తగ్గిపోతుందని, దీంతో రిజర్వ్‌బ్యాంక్ అరశాతం మేర వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందన్నారు.

### పెద్ద షేర్లే బెస్ట్

స్మాల్, మిడ్-క్యాప్ షేర్లు ఇటీవలికాలంలో భారీగా పెరిగినందున, వీటి అప్‌సైడ్ పరిమితంగా ఉండవచ్చని, ఈ కారణంగా లార్జ్ క్యాప్స్‌వైపే మొగ్గుచూపుతున్నట్టు రెల్లి వెల్లడించారు. కొన్ని పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసులు (పీఎంఎస్‌లు) వాటి స్మాల్-క్యాప్ స్కీముల్లో తాజా పెట్టుబడుల్ని తీసుకోవడం లేదని, వచ్చే ఏడాది పలు పీఎంఎస్‌లు ఇదేబాటను అనుసరిస్తాయన్నారు. అధిక విలువల కారణంగా పెట్టుబడికి ఏదో ఒక రంగాన్ని ఎంపికచేయడం కష్టసాధ్యమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ ఇనిస్టిట్యూషనల్ రీసెర్చ్ హెడ్ వరుణ్ లోహ్‌చాబ్ చెపుతూ ప్రతీ రంగం నుంచి స్టాక్స్‌ను ఆచితూచి ఎంచుకోవాలని ఇన్వెస్టర్లకు సూచించారు. తాము ఇండస్ట్రియల్స్, ఇన్‌ఫ్రా, రియల్టీ, సిమెంట్, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా రంగాలపై సానుకూల దృక్పథాన్ని కలిగి ఉన్నామన్నారు. కన్జూమర్ స్టేపుల్స్, కన్జూమర్ డిస్క్రిషనరీ, కెమికల్స్ రంగాలపై నెగిటివ్ అవుట్‌లుక్ ఉన్నదని వివరించారు. గ్రామీణ డిమాండ్ బలహీనంగా ఉన్నందున వినియోగ సంబంధిత కంపెనీలు మంచి ఫలితాల్ని ఇవ్వకపోవచ్చని అంచనా వేస్తున్నామని ధీరజ్ రెల్లి చెప్పారు.

### రికార్డుల హోరు

వరుస ర్యాలీలకు సోమవారం విరామం తీసుకున్న స్టాక్ మార్కె ట్ తిరిగి మంగళవారం కొత్త రికార్డుల్ని నెలకొల్పింది. సానుకూల అంతర్జాతీయ ట్రెండ్ ప్రభావంతో ప్రధాన సూచీలు రెండూ చరిత్రాత్మక గరిష్ఠస్థాయిని తాకాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకుపైగా పెరిగిన బీఎస్ఈ సెన్సెక్స్ 71,623 పాయింట్ల వద్ద కొత్త రికార్డును నమోదు చేసింది. చివరకు 122 పాయింట్ల లాభంతో 71,437 పాయింట్ల వద్ద ముగిసింది. ఇదేబాటలో నిఫ్టీ ఇంట్రాడేలో చరిత్రలో తొలిసారిగా 21,500 స్థాయిని అధిగమించి 21, 505 పాయింట్లను తాకింది. చివరకు 34 పాయింట్ల లాభంతో 21,453 పాయింట్ల వద్ద నిలిచింది. ఎఫ్ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, కొన్ని బ్యాంకింగ్ షేర్లలో జరిగిన కొనుగోళ్లు మార్కెట్ ర్యాలీకి కారణమయ్యాయని, ఐటీ, ఆటో షేర్లు నష్టపోయినా, ఇతర రంగాల షేర్లు బాసటగా నిలిచాయని విశ్లేషకులు వివరించారు.



## రెండేండ్లలో రెండింతల శాఖలు

### ఎస్ఎంఎఫ్‌జీ గృహశక్తి ఎండీ, సీఈవో దీపక్ పట్కార్




హైదరాబాద్, :

చౌక గృహాలకు రుణాలు అందించే ఎస్ఎంఎఫ్‌జీ గృహ శక్తి..తెలంగాణలో తన వ్యాపారాన్ని మరింత విస్తరించబోతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు శాఖలు ఉండగా, వచ్చే రెండేండ్లకాలంలో మరో 3 నుంచి ఐదు శాఖలను ప్రారంభించాలనుకుంటున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో దీపక్ పట్కార్ ఈ సందర్భంగా తెలిపారు.అలాగే దేశవ్యాప్తంగా 150 శాఖలు ఉండగా, 2024-25 నాటికి ఈ సంఖ్యను 300కి పెంచుకోవాలనుకుంటున్నట్టు చెప్పారు. తెలంగాణతోపాటు మహారాష్ట్ర, రాజస్థాన్, ఎన్‌సీఆర్, గుజరాత్ రాష్ట్రాల్లో సంస్థ రూ.7,900 కోట్లకు పైగా గృహ రుణాలు మంజూరు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో తెలంగాణలో రూ.639 కోట్ల రుణాలు మంజూరు చేసింది. వీటిలో రూ.15-20 లక్షల లోపు అధికంగా ఉన్నాయన్నారు. వీటిపై 10 శాతం నుంచి 13 శాతం లోపు వడ్డీని వసూలు చేస్తున్నది.

## ఎవర్‌గ్రీనింగ్ లోన్లపై ఆర్బీఐ నజర్

### బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలపై ఆంక్షలు

ముంబై, అసలు అలాగే ఉంచుతూ దానిపై వడ్డీని మాత్రమే చెల్లిస్తూపోతున్న రుణాల (ఎవర్‌గ్రీనింగ్ ఆఫ్ లోన్స్)పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దృష్టి సారించింది. వీటిని కట్టడి చేయడంలో భాగంగా మంగళవారం నిబంధనల్ని కఠినతరం చేసింది. ఈ క్రమంలోనే ఏ ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధుల (ఏఐఎఫ్‌లు) పథకంలోనూ పెట్టుబడులు పెట్టకుండా బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లపై నిషేధం విధించింది. ఆర్బీఐ నియంత్రణలో ఉన్న బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు తమ రెగ్యులర్ పెట్టుబడి కార్యకలాపాల కోసం ఏఐఎఫ్‌ల యూనిట్లలో పెట్టుబడులు పెడుతున్నాయి. అయితే ఇవన్నీ ఆందోళనకరంగా మారుతున్నాయని గడిచిన ఏడాది కాలంగా ఆర్బీఐ గమనించింది. అందుకే ఏఐఎఫ్‌ల ద్వారా బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఇచ్చే ఎవర్‌గ్రీనింగ్ లోన్ల కట్టడికి చర్యలు చేపట్టింది. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా వీటి జోలికి వెళ్లవద్దని స్పష్టం చేసింది. కాగా, వెంచర్ క్యాపిటల్ ఫండ్స్, ఏంజెల్ ఫండ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్, హెడ్జ్ ఫండ్స్ వంటి వాటిని ఏఐఎఫ్‌లుగా పరిగణిస్తున్నారు. ఇదిలావుంటే ఇప్పటికే ఉన్న ఈ రకమైన పెట్టుబడులను తిరిగి 30 రోజుల్లోగా వసూలు చేసుకోవాలని కూడా రుణదాతలకు ఆర్బీఐ ఈ సందర్భంగా తేల్చిచెప్పింది. ఈలోగా వసూలు చేసుకోకపోతే ఆ పెట్టుబడులను పూర్తిగా మొండి బకాయిలుగా పేర్కొనాల్సిందేనన్నది.

# స్పైస్‌జెట్ గూటికి గో ఫస్ట్!

## ఆర్పీకి తమ ఆసక్తిని వ్యక్తపర్చిన ఎయిర్‌లైన్




న్యూఢిల్లీ,

గో ఫస్ట్ ఎయిర్‌లైన్‌ను కొనేందుకు స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్ ఆసక్తి కనబరుస్తున్నది. పీకల్లోతు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన ఈ ముంబై ఆధారిత ఎయిర్‌లైన్.. ప్రస్తుతం దివాలా ప్రక్రియలో ఉన్నది తెలిసిందే. ఈ క్రమంలోనే గో ఫస్ట్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ (ఆర్పీ)కు తమ ఆసక్తిని తెలియపర్చినట్టు మంగళవారం స్పైస్‌జెట్ వెల్లడించింది. ఓ ప్రణాళికను ఆర్పీకి అందజేసే యోచనలో కూడా ఉన్నట్టు రెగ్యులేటరీకి స్పైస్‌జెట్ చెప్పింది. స్పైస్‌జెట్ కలయికలో గో ఫస్ట్ మళ్లీ పూర్వ వైభవాన్ని అందుకోగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. బలమైన ఎయిర్‌లైన్‌గా నిలబడుతుందన్న విశ్వాసాన్ని కనబర్చింది.

### ఏడున్నర నెలలుగా..

ఏడున్నర నెలలుగా గో ఫస్ట్ విమానాలు ఎగురలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఈ ఏడాది మే 3 నుంచి విమానయాన సేవలకు గో ఫస్ట్ దూరమైంది. ప్రాట్ అండ్ విట్నీ పీడబ్ల్యూ1000జీ ఇంజిన్ సైప్లై సమస్యలు.. గో ఫస్ట్ ఆర్థిక ఇబ్బందులకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. 2005 నవంబర్ 4న గో ఫస్ట్ (అప్పట్లో గోఎయిర్) విమాన సేవలు మొదలయ్యాయి. వాడియా గ్రూప్ నిర్వహణలో ఉన్న ఈ సంస్థకు 53 (ఏ320నియో) విమానాలున్నాయి. 2016-17 వరకు లాభాల్లోనే నడిచింది. ఆ తర్వాత పరిస్థితులు తారుమారయ్యాయి. కరోనా ప్రభావం సంస్థను మరింతగా కుంగదీసింది. గో ఫస్ట్ నడుపుతున్న ఏ320నియో విమానాలన్నింటికీ ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్లే. వీటి సరఫరాలో సమస్యలు కంపెనీ కార్యకలాపాలనే ప్రభావితం చేశాయి. ఈ ఏడాది మే 2న ఎన్సీఎల్టీ ముందు స్వచ్ఛం ధ దివాలా తీర్మానానికి దరఖాస్తు చేసింది.

### స్పైస్‌జెట్ షేర్లు జూమ్

స్టాక్ మార్కెట్లలో స్పైస్‌జెట్ షేర్లు మదుపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఒకానొక దశలో 7.77 శాతం వృద్ధితో రూ.69.20ని చేరింది. ఇది కంపెనీ 52 వారాల గరిష్ఠం కావడం గమనార్హం. అయితే మార్కెట్ ముగిసే సమయానికి ప్రారంభ లాభాలను కోల్పోయి 2.91 శాతం వృద్ధితో రూ.66.08 వద్ద స్థిరపడింది.

### తగ్గనున్న ఎయిర్‌లైన్స్ నష్టాలు

భారతీయ విమానయాన పరిశ్రమ నష్టాలు ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) భారీగా తగ్గవచ్చని ప్రముఖ క్రెడిట్ రేటింగ్స్ ఏజెన్సీ ఐసీఆర్ఏ మంగళవారం అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం (2022-23) రూ.17,000-17,500 కోట్ల నష్టాలు వాటిల్లాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ.3,000-5,000 కోట్లుగానే ఉండొచ్చంటున్నది. ఎయిర్‌లైన్స్ లాభాలు పెరగడం, ఖర్చులు మితంగానే ఉండటం కలిసొచ్చే అంశంగా ఓ వెబినార్‌లో పేర్కొన్నది.

# క్రిస్మస్‌కు గిఫ్టులు ఎందుకు ఇచ్చుకుంటారు?

### ఇంతకీ శాంతాక్లాజ్ ఎవరు?

సర్వ మానవాళి కలిసిమెలిసి సహజీవనం సాగించాలన్నదే క్రీస్తు సందేశం. తోటివారిని ప్రేమించాలన్న ప్రేమతత్వం క్రిస్మస్ పండుగలో కనిపిస్తుంది. క్రీస్తు ఉదయించిన ఈ వేళ క్రైస్తవులకు పర్వదినం. ప్రతి క్రైస్తవుడి జీవితంలోనూ మరుపురాని రోజు. ఈ లోకంలోని వారికి శుభాలు కలిగించేందుకు దైవ కుమారుడైన ఏసు క్రీస్తు ఇలలో అవతరించాడు. లోకరక్షకుడిగా, మార్గదర్శకుడిగా నిలిచాడు. అందరికీ సన్మార్గం చూపి, పాపుల పాలిట రక్షకుడిగా నిలిచిన ఆయన జననం ఎంతో ప్రత్యేకమైనది. దేవుడికి పేర్లు అనేకం. ఆయన మహిమలు కూడా అనంతం. ప్రజలు పలురకాల పేర్లతో క్రీస్తును కీర్తిస్తుంటారు. పేరు ఏదైనా ఆయన తమ పెన్నిధి అని విశ్వసిస్తారు. క్రీస్తు సాటి మనుషులతో ఎలా మసలుకోవాలో తరచూ చెప్పేవాడు. సూక్తులు ప్రబోధించి ఊరుకునే వారు కాదు. వాటిని ఆచరించి చూపేవాడు. 'మీరూ ఇలా చేయాల'ని పిల్లలకు చెప్పినట్టుగా ప్రజలకు పదేపదే తెలియజేసేవాడు.

ఆయన శిష్యులు పన్నెండు మందిలో పలురకాల మనస్తత్వాల వారున్నారు. అందులో పేతురు దుడుకు స్వభావి. యోహాను చాలా నెమ్మదస్తుడు. మరొకడు దొంగ. మత్తయి అందరూ అసహ్యించుకునే సుంకం వసూలు చేసే వ్యక్తి. మరొకతను రోమన్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పనిచేసేవాడు. ఇలా వేర్వేరు మనస్తత్వాలు కలిగిన శిష్యగణంతో ఆయనోసారి పంక్తి





భోజనానికి కూర్చున్నాడు. ఇంతలో మెల్లిగా లేచి శిష్యుల దగ్గరికి వెళ్లాడు. వరుసగా వారందరి పాదాలు కడిగి తన భుజం మీది తువ్వాలుతో తుడిచాడు. స్వయంగా శిష్యుల పాదాలు కడిగిన క్రీస్తు 'నాయనలారా! మీరు ఒకరి పాదాలు మరొకరు కడగండి' అని వారికి చెప్పాడు. ఒకరి పాదాలు మరొకరు కడగటం అంటే తాము ద్వేషించేవారి పాదాలు కడిగే స్థాయికి ద్వేషాన్ని తగ్గించుకోవాలని పరోక్షంగా హెచ్చరించటమే! కులాలు, తెగలు, బీదరికం, ధనం, అహం అనే ఐదింటినీ పక్కన పెట్టి చేతిలోని ఐదువేళ్లలా ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని ఆ మహాపురుషుడు కోరాడు. మరో సందర్భంలో శిష్యులను చెంతకు పిలిచి 'నాయనలారా! మీరు ఒకరినొకరు ప్రేమించుకోవాలి. ఎంతగా తమను తాము తగ్గించుకుని వినయ మనస్కులు అవుతారో, అంతగా ఆ ప్రేమకు సంపూర్ణత లభిస్తుంది' అన్నాడు. ఆయన సూక్తులు మణిపూసలు. 'ఉపకారికి ప్రత్యుపకారం చేస్తే ఇక నీ ప్రత్యేకత ఏముంది? పాపులు కూడా అలాగే చేస్తారు. కాబట్టి నీవు నీ శత్రువులకు కూడా మేలు చేయి. ఇచ్చిన అప్పును తిరిగి పొందాలని ఆశపడకు. అప్పుడు నీకు గొప్ప బహుమతి లభిస్తుంది. కుడిచేతితో చేసే దానం ఎడమ చేతికి తెలియకూడదు. రహస్యంగా ఉండాలి. నీ రహస్య కార్యాలన్నీ గమనించే తండ్రి నీకు తగిన బహుమానం ఇస్తాడు. నీవు విందు చేసేటప్పుడు బంధువులకు, ఇరుగుపొరుగు వారిని పిలవకు. పేదలను, దివ్యాంగులను పిలువు. వాళ్లు నీకు ప్రతిఫలాన్ని ఇవ్వలేరు కాబట్టి నీవు ధన్యుడవు అవుతావు. నీతిమంతుల పునరుత్థానం రోజున నీకు అందుకు తగిన ప్రతిఫలం దొరుకుతుంది' ఇలా క్రీస్తు చెప్పిన ప్రతి మాటా మానవత్వాన్ని తట్టిలేపేదే. మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేదే. ఆ మహాపురుషుడు పాపులను ఎంతగానో ప్రేమించాడు. వారు పాపంతో మరణించాల్సి వస్తే మరణ శిక్షను తొలగించేందుకు తన ప్రాణాలనే అర్పించాడు. అలాంటి నిస్వార్థ ప్రేమనే ఆయన మన నుంచి ఆశించేది. వసుధపై సర్వమానవ సౌభ్రాతృత్వం ఉండాలని 'నీవలె నీ పొరుగువారిని ప్రేమింపుము' అని ప్రబోధించాడు క్రీస్తు. ఆ వాక్యంలోని లోతును, ఆర్ద్రతను మనిషి అర్థం చేసుకొని ప్రభువు ప్రబోధాలను పాటించినట్లయితే సహనం, సమరస భావం అలవడి మానవుడు మహనీయుడు అవుతాడు. క్రీస్తు సందేశం ఇదే. ఆ మహనీయుడు మన నుంచి కోరుకున్నదీ ఇదే. సెయింట్ నికోలస్ అనే క్రైస్తవ మతగురువునే శాంతా క్లాజ్ అని సంబోధిస్తారు. ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం. పిల్లలకూ ఆయనంటే అంతే అభిమానం. క్రిస్మస్ సమయ ంలో ఇతరులకు మనకు తోచిన బహుమతిని ఇస్తుంటాం. కనీసం శుభాకాంక్షలను చెబుతుంటాం. ఈ సంప్రదాయానికి శాంతా క్లాజ్ తాతనే నాంది పలికాడు. క్రిస్మస్ సమయంలో ఇంటింటికీ తిరిగి తనకు ప్రియాతి ప్రియమైన చిన్నారులందరికీ



బహుమతులు, ఆట వస్తువులు, చాక్లెట్లు వంటి తినుబండారాలు పంచిపెడుతూ ఉండేవాడు. శాంతా క్లాజ్ స్ఫూర్తితోనే నేటికీ పెద్దల నుంచి పిల్లలకు క్రిస్మస్ సందర్భంగా బహుమానాలు అందుతూ ఉంటాయి. మూర్తీభవించిన ప్రేమకు, నిస్వార్థ పరాయణతకు ప్రతీక శాంతా క్లాజ్. మనకు ఉన్నది ఆనందంతో ఇతరులకు పంచి ఇవ్వడమే మనకు ఆత్మానందాన్నిచ్చే అత్యుత్తమ మార్గమనేది శాంతా క్లాజ్ దివ్య సందేశం.



## చట్టబద్ధమైన డిమాండ్ లేవనెత్తితే సస్పెండ్ చేస్తారా : సోనియాగాంధీ



న్యూఢిల్లీ :

చట్టబద్ధమైన డిమాండ్ లేవనెత్తినందుకు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఊపిరి ఆడకుండా చేస్తోందని కాంగ్రెస్ చైర్‌పర్సన్ సోనియాగాంధీ విమర్శించారు. బుధవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో 141 మంది ప్రతిపక్ష ఎంపిల సస్పెన్షన్‌పై ఆమె స్పందించారు. మునుపెన్నడూ పార్లమెంట్ నుంచి ఈ స్థాయిలో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయలేదని అన్నారు. అది కూడా సహేతుకమైన, చట్టబద్ధమైన డిమాండ్‌ను లేవనెత్తినందుకు సభ్యులపై వేటు వేశారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 13 నాటి అసాధారణ ఘటనపై పార్లమెంటులో హోం మంత్రి ప్రకటన చేయాలని మాత్రమే ప్రతిపక్ష ఎంపిలు కోరారని, ఈ అభ్యర్థనపై కేంద్రం ఎంత అహంకార పూరితంగా వ్యవహరించిందో చెప్పేందుకు మాటలు లేవని అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు సంబంధించి కొన్ని కీలక బిల్లులకు ఈ పార్లమెంట్ సెషన్‌లో ఆమోదం లభించాయని సోనియా గాంధీ గుర్తుచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశభక్తులను కించపరిచేందుకు కొంతమంది చరిత్రను వక్రీకరించి, చారిత్రక వాస్తవాలను కప్పిపెడుతూ నిరంతర దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వారిలో ప్రధాని, హోంమంత్రి ముందుంటున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి చర్యలకు బెదరబోమని.. నిజం చెప్పేందుకు నిరంతర పట్టుదలతో కృషి చేస్తామని అన్నారు. జమ్ముకాశ్మీర్‌పై తమ వైఖరి స్పష్టంగా ఉందని, పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని, వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. లడఖ్ ప్రజల ఆకాంక్షలు ముఖ్యమని, వాటిని పరిష్కరించాలని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిపై సమీక్ష నిర్వహించామని అన్నారు. ప్రస్తుతం పార్టీ అనేక కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటోందని, అయినా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 13న పార్లమెంటులో జరిగిన ఘటన క్షమించరానిదని, దానిని ఎవరూ సమర్థించలేరని అన్నారు. అయితే, దీనిపై స్పందించడానికి ప్రధాని మోడీకి నాలుగు రోజుల సమయం పట్టిందని విమర్శించారు. అది కూడా ఇంత గంభీరమైన విషయంపై ఆయన తన అభిప్రాయాలను పార్లమెంటు వెలుపల వ్యక్తం చేశారని తెలిపారు. ఇది సభను అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. దేశ ప్రజల పట్ల ఆయన నిర్లక్ష్యపూరిత వైఖరికి ఇది నిదర్శమని విమర్శించారు. పార్లమెంటులో సోమవారం రికార్డు స్థాయిలో 78 మంది లోక్‌సభ సభ్యులు సస్పెండ్ కాగా మంగళవారం మరో 49 మందిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సస్పెండయ్యారు.

## సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె ప్రారంభం



యంత్రాంగం :

సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె ఈరోజు ప్రారంభమైంది. ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, హెచ్‌ఆర్ పాలసీ అమలు, ఉద్యోగ భద్రత, తక్షణమే గ్రాస్‌పే తదితర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తూ వారు సమ్మె బాట పట్టారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు గత మూడు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వలేదని తెలిపారు. సమ్మెలో భాగంగా పార్వతీపురం కలెక్టరేట్ ఎదుట సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## వంటా-వార్పు, భిక్షాటనతో నిరసన

8వ రోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

యంత్రాంగం : సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో అంగన్‌వాడీల నిరవధిక సమ్మె ఎనిమిదో రోజూ కొనసాగింది. మంగళవారం నాడు కలెక్టరేట్లు, తహశీల్దార్ కార్యాలయాలు, ఎంపిడిఒ కార్యాలయాలు, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించి అక్కడే భోజనాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన కొనసాగించారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టడానికి అధికారులు కొన్నిచోట్ల ప్రయత్నించగా వారిని స్థానికులు, అంగన్‌వాడీలు అడ్డుకున్నారు. అనంతపురం కలెక్టరేట్, శ్రీసత్యసాయి చిలమత్తూరు, గాండ్లపెంట, సోమందేపల్లి తదితర ప్రాంతాల్లో వంటా-వార్పుతో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు.



# దేశ చరిత్రలోనే ప్రజాస్వామ్యం అపహాస్యం : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

పార్లమెంట్‌లో 141 మంది సస్పెన్షన్లపై

ఈనెల 22న దేశ వ్యాప్త నిరసన

స్టీల్‌ప్లాంట్ స్టేక్ హోల్డర్లు కార్మికులే:

అదానీ, టాటా, జిందాల్‌లు కాదు

3వ ఫర్నేస్‌ను సెయిల్ ద్వారా నడపాలి

పార్లమెంట్‌లో దారుణాలపై యువగళంలో ఎలుగెత్తాలి





**గ్రేటర్ విశాఖ బ్యూరో :**

దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలాగ 141 మంది రాజ్యసభ, పార్లమెంట్ సభ్యులను సస్పెన్షన్‌కు గురిచేయడం సిగ్గుచేట్కైన విషయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. బుధవారం ఉదయం 10గంటలకు విశాఖలోని జగదాంబ జంక్షన్ సిఐటియూ కార్యాలయంలో సిపిఎం విశాఖపట్నం జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు తో కలసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో విఎస్సార్ మాట్లాడుతూ దుశ్చర్యపై రాష్ట్రంలోని ప్రధాన పార్టీల్కైన వైఎస్సార్‌సిపి, తెలుగుదేశం ఎంపీలు కనీసం స్పందించకపోవడం దారుణమైన విషయమని ఆయన ఖండిరచారు. వైసిపి పూర్తిగా బిజేపితో అంటకాగుతోందన్నారు. ఏపిలో ప్రజాస్వామ ్య హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్పే తెలుగుదేశం పార్టీ పార్లమెంట్‌లో నిరంకుశత&ంవం రాజ్యమేలుతుంటే మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. బుధవారం సాయంత్రం విశాఖ%--%విజయనగరం సమీపంలోని పోలిపల్లిలో లోకేష్ యువగళం సభలోన్కైనా టిడిపి నేతలు పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వ అప్రజాస్వామిక పోకడలపై గళమెత్తాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రెండు పార్టీలు పార్లమెంట్‌లో తటస్థంగా ఉన్నామని చెబుతూనే బిజేపికి మద్దతునిస్తున్నాయన్నారు. కనీసం ఈ రాష్ట్రంలో విశాఖ ఉక్కును కాపాడడానికి, పోలవరం నిర్వాసితులకు ప్యాకేజీ సాధించడానికి ఈ రెండు పార్టీలు కృషిచేయాలని, రెండు రోజుల్లో ఈ 2 పార్టీలు తమ స్పందనను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 25 మంది ఎంపీలుండి ప్రధాన ప్రజా సమస్యలకు ఈ దుస్థితి పడుతుందని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.నీనెల 22న దేశ వ్యాపిత ఇండియా నిరసన: కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిరంకుశ చర్యలకు నిరసనగా ఈనెల 22న దేశ వ్యాప్తంగా ఇండియాలోని అన్ని పార్టీలు కలసి నల్లజెండాలు, నల్ల బెలూన్లతో నిరసనలు తెలియజేస్తామని ఆయన వెల్లడిరచారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నిర్వహించే చర్చలు, సంప్రదింపులకు స్టేక్ హోల్డర్లంటూ అదానీ, టాటా, జిందాల్‌ను పిలవడమేనిటని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్‌కు స్టేక్ హోల్డర్‌లు కార్మికులేనని అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లోని 3వ బ్లాస్ట్ ఫర్నేస్‌ను సెయిల్ ద్వారా ప్రారంభింపజేయాలని, ఎన్‌ఎండిసి ద్వారా గనులు ఇప్పించే పని తక్షణమే కేంద్ర ప్రభుత్వం చేయాలని అందుకు ఎంపీలంతా పార్లమెంట్‌లో గళమెత్తాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలు, ఇతర విద్యాశాఖ ఉద్యోగుల సమ్మె, నిరసనలను విరమింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. అక్కచెల్లెమ్మలంటూనే అంగన్‌వాడీ సెంటర్ల గుండెలపై తన్నే విధానాన్ని జగన్ తీసుకున్నారని ఎద్దేవా చేశారు. అంగన్‌వాడీ యూనియన్‌తో ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పంటలు నష్టపోయి రైతులుంటే ఎంత నష్టం జరిగిందో గణనకు రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులను నియమించకుండా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగుల గొట్టే బాధ్యతను అప్పగించడం జగన్ సిగ్గుపడాలన్నారు.

## ఆసుపత్రిలో చేరిన నటి హేమా చౌదరి-ఆరోగ్యం విషమం

**బెంగళూరు :**

సౌత్ ఇండియా ప్రముఖ నటి హేమా చౌదరి బ్రెయిన్ హెమరేజ్ కారణంగా బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో చికిత్సకు స్పందించడం లేదు. ఆమె కుమారుడు నేడు విదేశాల నుంచి వస్తున్నారు. నటి హేమా చౌదరి ఎక్కువగా కన్నడ చిత్రాల్లోనే నటించారు. ఆపై తమిళం, తెలుగు, మలయాళం సినిమాల్లో 100కు పైగా చిత్రాల్లో నటించి మెప్పించారు. కన్నడలో డాక్టర్ రాజ్‌కుమార్, విష్ణువర్ధన్, అంబరీష్, శంకర్‌నాగ్, అనంతనాగ్, రవిచంద్రన్ వంటి ప్రముఖ నటులతో హేమా చౌదరి నటించారు. కమల్ హాసన్, చిరంజీవి, మోహన్ బాబు, ప్రేమ్ నజీర్ తదితరులతో కూడా నటించారు. కె.బాలచందర్, డి.యోగానంద్, పి.సాంబశివరావు, దాసరి నారాయణరావు, కె.రాఘవేంద్రరావు, సంగీతం శ్రీనివాసరావు, కోడి రామకృష్ణ, కె.శంకర్ లాంటి గొప్ప దర్శకుల చిత్రాల్లో కూడా హేమా చౌదరి నటించారు. పుట్టింటికి రా చెల్లి, గోరింటాకు, సుందరకాండ, మేస్త్రీ, ప్రేమాలయం వంటి చిత్రాల్లో ఆమె నటించించారు. ఆపై కర్నాటక రాష్ట్ర చలనచిత్ర అవార్డు ఎంపిక కమిటీ సభ్యురాలిగా కూడా పనిచేశారు. సువర్ణ రత్న అవార్డు, సువర్ణ పరివార్ పాపులర్ స్టార్ సహా ఎన్నో అవార్డులు అందుకున్నారు.



# ఆర్టికల్ 370 - కాంగ్రెస్ కప్పదాటు వైఖరి




ఆర్టికల్ 370ని రద్దు చేయాలని మొదటి నుండి బిజెపి డిమాండ్ చేస్తోంది. దాని లక్ష్యం కాశ్మీరీల ప్రయోజనం కాదు. మత విద్వేషాలను రెచ్చటొట్టే ప్రక్రియలో భాగంగా 370 ఆర్టికల్‌ను రద్దు చేయడంతో పాటు జమ్ము కాశ్మీర్ లోని లడఖ్ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మోడీ ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా ముస్లిం విద్వేషం సృష్టించి మెజారిటీ హిందూ ఓట్లు పొందడం బిజెపి కి ప్రధానం. కాంగ్రెస్ కూడా ఈ విషయంలో బిజెపి చెప్పుల్లో తన కాళ్లు దూర్చి హిందువుల ఓట్లు రాబట్టుకోవాలని తహతహలాడుతోంది.ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదాస్పదంగా మారింది. న్యాయకోవిదులు, మేధావులు సుప్రీం తీర్పు వల్ల కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో మున్ముందు అవాంఛనీయ పరిణామాలు జరగవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగంపై పట్టు కలిగిన న్యాయవాదిగా పేరున్న ఫాలి నారిమన్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ లోకుర్ వంటి వారు 370 ఆర్టికల్ రద్దు చెల్లదన్నారు. కాని చిత్రం ఏమిటంటే ఆర్టికల్ 370 రద్దు చేయరాదని డిమాండ్ చేస్తూ వచ్చిన ఆ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కప్పదాటు వేస్తోంది. ఆర్టికల్ 370 రద్దుతో కాంగ్రెస్ ఏకీభవిస్తూనే, దాన్ని అమలు చేసిన పద్ధతి బాగాలేదని గోడమీది పిల్లి వాటంగా చెప్పింది. ఆర్టికల్ 370ని రద్దు చేయాలని మొదటి నుండి బిజెపి డిమాండ్ చేస్తోంది. దాని లక్ష్యం కాశ్మీరీల ప్రయోజనం కాదు. మత విద్వేషాలను రెచ్చటొట్టే ప్రక్రియలో భాగంగా 370 ఆర్టికల్‌ను రద్దు చేయడంతో పాటు జమ్ము కాశ్మీర్ లోని లడఖ్ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మోడీ ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా ముస్లిం విద్వేషం సృష్టించి మెజారిటీ హిందూ ఓట్లు పొందడం బిజెపి కి ప్రధానం. కాంగ్రెస్ కూడా ఈ విషయంలో బిజెపి చెప్పుల్లో తన కాళ్లు దూర్చి హిందువుల ఓట్లు రాబట్టుకోవాలని తహతహలాడుతోంది. బిజెపి మతతత్వ విధానాలు మన రాజ్యాంగ విలువలకు, స్వాతంత్ర్యోద్యమ విలువలకు విరుద్ధమైనవి. ఈ విషయం ప్రజల ముందు వివరించి బిజెపి రాజకీయాలను ఎండగట్టాల్సిన ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ దానికి విరుద్ధంగా మతతత్వ ఎజెండాలో బిజెపి తో పోటీ పడాలని భావిస్తోంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ఎన్నికల తర్వాతయినా కాంగ్రెస్ సోయి లోకి రాలేదు.

సుప్రీం తీర్పుపై సిపిఐ(ఎం) ఘాటుగా స్పందించింది. "ఈ తీర్పుతో సుప్రీం కోర్టు తేనెటీగల తుట్టెను కదిపింది. రాష్ట్ర శాసన సభ అభిప్రాయానికి బదులు గవర్నర్ అభిప్రాయాన్ని తీసుకొంటే చాలని, తద్వారా రాష్ట్రాల సరిహద్దులు కూడా మార్చుతూ రాష్ట్ర విభజన చేయవచ్చని సుప్రీం చెప్పినట్లయింది. సమైక్యత పేరుతో కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు ఇవ్వడానికే తీర్పు దోహదపడ్తోంది". అని సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హెచ్చరించారు. దీనివల్ల రాజ్యాంగంలోని సమాఖ్యత త్వానికి విఘాతం కలుగుతుందని సిపిఐ(ఎం) హెచ్చరించింది.సిపిఐ కూడా ఇదే తరహా స్పందనను వ్యక్తం చేసింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఒక ప్రకటన చేస్తూ సుప్రీం తీర్పును ప్రశ్నించారు. "బిజెపి ప్రభుత్వం చాలా హడావిడిగా జమ్ముకాశ్మీర్ ప్రజలను సంప్రదించకుండా ఆ రాష్ట్రంపై నిర్ణయం చేసింది. బిజెపి చూపిన మొండితనం దాని నియంతృత్వ ధోరణికి గుర్తు అని ఆయన విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దులోని చట్టబద్ధతపై చెప్పిన తీర్పులో సుప్రీం అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటేసిందని, తాజా సుప్రీం తీర్పు సమాఖ్య వ్యవస్థకు పెద్ద విఘాతమని డిఎంకె విమర్శించింది. శివసేన సుప్రీం తీర్పును ఆహ్వానించింది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా విలీనం చేసి గ్రేటర్ కాశ్మీర్‌కు ఎన్నికలు జరపాలని ఉద్ధవ్ థాకరే చెప్పారు. విలీనం తర్వాత ఎన్నికలు జరగడమంటే ఇక ఇప్పట్లో కాశ్మీర్ ఎన్నికలు లేనట్లే.మాజీ హెూం మంత్రి, కాంగ్రెస్ నాయకుడు పి.చిదంబరం%ా% అభిషేక్ సింఘ్వీతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దును వెనకేసుకొచ్చారు. రద్దు చేసిన విధానంపైన మాత్రమే తాము సుప్రీం కోర్టుతో విబేధిస్తున్నామని చెప్పారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఆర్టికల్ 370 రద్దుపై మౌనం వహించడం గమనార్హం.'ఇండియా' కూటమిలో భాగస్వాములైన నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సి), పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) సుప్రీం తీర్పుతో గట్టిగా విబేధించాయి. పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సుప్రీం తీర్పును 'మరణ శాసనంగా అభివర్ణించారు. జమ్ము కాశ్మీర్‌కు మాత్రమే కాదు భారతదేశం అన్న అవగాహనకు కూడా తీర్పువల్ల విఘాతం కలిగిందన్నారు. కాగా నేషనల్ కాన్ఫరెన్సు నాయకుడు ఒమర్ అబ్దుల్లా సుప్రీంకోర్టును ఒప్పించడంలో తాము విఫల మైనందుకు జమ్ము కాశ్మీర్ ప్రజలు తమను క్షమించాలి అని, 2019 ఆగస్టు 5న 370ని రద్దు చేస్తూ మన నుండి లాక్కొన్న గుర్తింపు, గౌరవాలు మళ్లీ మనకు ఏదో ఒకరోజు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాత్రం 2019లో లోక్‌సభలో ఈ అంశంపై అన్ని పార్టీలు తమ అభిప్రాయాలు తెలిపాయి. ప్రభుత్వం అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటేసింది. మేము సుప్రీం కోర్టుకు వెళ్లాం. ఇప్పుడు సుప్రీం కోర్టు తన నిర్ణయం తెల్పింది. ఇక ఇప్పుడు చెప్పగలిగిందేమీ లేదు. ప్రతిఒక్కరూ సుప్రీం కోర్టు నిర్ణయంతో ఏకీభవిస్తారని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ 2019 లోనే ఆర్టికల్ 370 రద్దును సమర్థించింది.ఆర్టికల్ 370ఎ కేంద్రం రద్దు చేయడానికి ఒకరోజు ముందు 2019 ఆగస్టు 4న శ్రీనగర్ లోని గుప్కర్ రోడ్డులోని నేషనల్ కాన్ఫరెన్సు అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా నివాసంలో కాంగ్రెస్ సహా పిడిపి, ఎన్‌సి పార్టీలు సమావేశమై ఆర్టికల్ 370ని సమర్థిస్తూ ఉమ్మడి ప్రకటన చేశాయి. 2020 నవంబర్ తర్వాత పిఏజిడి నుండి కాంగ్రెస్ తప్పుకొంది. అది తప్పుకోవడానికి ఒకరోజు ముందు కేంద్ర మంత్రి అమిత్‌షా పిఏజిడిని గుప్కర్ గ్యాంగ్ గా అపవిత్ర గ్లోబల్ ఘట్బంధన్ గా అభివర్ణించారు. అంతకు ముందు జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా తొలగించాక అక్కడి ప్రజలు ఉపాధి కుంభకోణాలతో, భూమి మాఫియా, వైన్‌షాపులు, స్మార్ట్ మీటర్లు వగైరా రూపంలో దారుణమైన బాధలు పడాల్సి వచ్చిందని కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ చెప్పింది.


## ఆర్టికల్ 370 నేపథ్యం

దేశ విభజన సందర్భంగా కాశ్మీర్ రాజు హరిసింగ్ తాను స్వతంత్ర రాజుగానే కొనసాగుతానని చెప్పారు. ఒక తుది నిర్ణయానికి రాక ముందే స్థానిక ఆదివాసీల ముసుగులో పాకిస్తాన్ సైన్యాలు కాశ్మీరుపై దాడి చేశాయి. మహారాజ హరిసింగ్ లోయను వదలి సురక్షితంగా వేరే ప్రాంతానికి వెళ్ళారు. ఆ దశలో ఆనాటి నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా (ఫరూక్ అబ్దుల్లా తండ్రి) ప్రధాన పాత్ర పోషించి భారత సైన్యాలు అక్కడ జోక్యం చేసుకొనేట్లు చూశారు. కాశ్మీర్‌లో 80 శాతం జనాభా ముస్లింలున్నా వారు పాకిస్తాన్‌తో విలీనం కావాలనుకోలేదు.అయితే ఏదో ఒక ఒప్పందం లేకుండా, భారతదేశం తన సైన్యాలను అక్కడికి ఎలా పంపగలదని నెహ్రూ ప్రశ్నించారు. నెహ్రూ వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని గమనంలో ఉంచుకొని ఆ రాష్ట్ర ప్రజల రక్షణ కోసం భారత రాజ్యాంగంలో 370 ఆర్టికల్‌ని చేర్చుతూ హరిసింగ్‌తో ఒక ఒప్పందానికి వచ్చారు. ఆ ఒప్పందంలోని ప్రధాన అంశం "ఇద్దరు ప్రధానులు రెండు రాజ్యాంగాలు" (దో ప్రధాన్, దో విధాన్). భారత ప్రభుత్వం ఆ రాష్ట్ర రక్షణతో పాటు విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు, కరెన్సీలను చూసుకోవాలి. ఇతర అంశాలను కాశ్మీరు రాష్ట్ర అసెంబ్లీ నిర్ణయిస్తుంది. కాశ్మీరు తన స్వంత రాజ్యాంగాన్ని రూపొందించుకోవాలి. ఆ షరతుల ప్రకారం భారత ప్రభుత్వం తన సైన్యాలను అక్కడికి పంపింది. ఆలోగా పాకిస్తాన్ కాశ్మీరు లోని మూడవ వంతు భాగాన్ని ఆక్రమించుకొంది. ఐక్యరాజ్య సమితి తీర్మానం ప్రకారం రెండు దేశాలూ తమ సైన్యాలు అక్కడ నుంచి ఉపసంహరించుకున్నాక ప్రజాభిప్రాయ సేకరణ (ప్లెబిసైట్) జరపాలి. కాని అది ఇప్పటిదాక జరగలేదు. తన ఆధీనంలో ఉన్న కాశ్మీరును ఆజాద్ కాశ్మీరుగా పాకిస్తాన్ ప్రకటించింది. క్రమంగా భారత్ కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని దిగజార్చింది. 17 ఏళ్ల పాటు షేక్ అబ్దుల్లాను జైల్లో ఉంచింది. ఈ మధ్య కాలంలో ప్రధాన మంత్రి హెూదాను ముఖ్యమంత్రి హెూదాగా, సదర్-ఏ-రియాసత్ హెూదాను గవర్నరుగా మార్చారు. క్రమంగా భారత రాజ్యాంగాన్ని కాశ్మీరుకు వర్తింపచేశారు. ప్రజాతంత్ర ప్రక్రియ అక్కడ క్రమంగా బలహీన పడింది.ఫరూఖ్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని 1984లో రద్దు చేశారు. ఆ తర్వాత 1987లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ రిగ్గింగ్ చేసి గెలిచిందని ఆయన ఆరోపించారు. అక్కడి ప్రజల్లో పూర్తిగా భ్రమలు తొలగి, యువకులు హింసా రాజకీయాల్లోకి వెళ్లారు. మిలిటెన్సీ పెరిగిపోయింది. దీన్ని అవకాశంగా తీసుకొని పాకిస్తాన్ తన మిలిటెంట్లను అక్కడికి పంపనారంభించింది. పరిస్థితి రోజు రోజుకూ దిగజారింది. ఆ సమయంలో ఫరూక్ అబ్దుల్లాను ఏడేళ్ల సుదీర్ఘకాలం జైలుకు పంపారు. ఆ స్థితిలో సోవియట్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడేందుకు అమెరికా సృష్టించిన అల్‌ఖైదా తన లక్ష్యం సాధించాక కాశ్మీరు లోయలోకి అడుగు పెట్టింది.కాశ్మీరు పరిస్థితిని టెర్రరిజమ్ మరింత క్షీణింప చేసింది. స్థానిక ముస్లిం జనాభాకు, కాశ్మీరు పండిట్లకు మధ్య ఉన్న సామరస్యం స్థానంలో మతతత్వ కోణం జోడించారు. ఈ వక్రీకరణ టెర్రరిస్టులకు ఉపయోగపడింది. టెర్రరిస్టుల లోని ఒక సెక్షన్ హిందువులను లక్ష్యంగా చేసుకుంది. కాశ్మీరు లోని ముస్లింలందరూ టెర్రరిస్టులనే భావనతో అప్పటి గవర్నరు జగ్మోహన్ ప్రవర్తించారు. పండిట్లు కాశ్మీరు లోయను వదిలి వెళ్తే! తాను మిలిటెంట్లను ఏరేయగలనని గవర్నర్ భావించారు. గవర్నరు ప్రోత్సాహంతో పండిట్లు లోయను వదిలి కాందిశీకుల శిబిరాల్లో తలదాచుకొన్నారు. టెర్రరిస్టుల వల్ల ముస్లిం జనాభా సైతం చాలా బాధలను అనుభవించింది. వారిని కూడా టెర్రరిస్టులు చంపారు. కొందరు ముస్లింలు కూడా లోయను వదిలేసి వచ్చారు. రెండు పొరుగు దేశాల మధ్య ఏర్పడిన సమస్యకు మతం రంగు అద్దారు.భారత ప్రభుత్వం అక్కడి ప్రజల జాతి ఆకాంక్షలను అణిచి వేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పదే పదే తొలగించింది. తమకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలన్న డిమాండును పట్టించుకోలేదు. అవుట్‌లుక్ పత్రిక (2000 అక్టోబరు 16) జరిపిన అభిప్రాయ సేకరణలో 74 శాతం మంది కాశ్మీరీలు తమకు ప్రత్యేక గుర్తింపు కావాలని కోరారు. 16 శాతం మంది కాశ్మీరుకు స్వయం ప్రతిపత్తి కావాలన్నారు. కేవలం రెండు శాతం మాత్రమే పాకిస్తాన్‌తో విలీనం కావాలని కోరారు. 39 శాతం మంది ప్రజలు తమకు భారత రాజ్యాంగం పరిధిలోనే పరిష్కారం దొరుకుతుందని అభిప్రాయపడ్డారు. మిలిటెంట్ల ప్రధాన కార్యకలాపాలు 1990 నుండి ప్రారంభమయ్యాయి. అంటే 1987లో రిగ్గింగ్ ద్వారా జరిగిన ఎన్నికల తర్వాత అన్నమాట. కేంద్ర ప్రభుత్వంతో పాటు కాశ్మీరీలు ఎన్నుకొన్న ప్రభుత్వాలు కూడా అక్కడి సాధారణ ప్రజల అభ్యున్నతికి కృషి చేయనందున కాశ్మీర్ సమస్య మానని పుండులా మారింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com







## రెడ్ మిర్చీలా ఘాటెక్కిస్తున్న మాళవిక మోహనన్..

## బెంగళూరులో హాస్పిటల్ పెట్టె ఆలోచనలో శ్రీలీల.?

పెళ్లిసందడి ఫేమ్ శ్రీలీల టాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. గత ఏడాది 'ధమాకా'తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ ఈ ఏడాది భగవంత్ కేసరి, స్కంద, 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాలతో సందడి చేసింది. వచ్చే ఏడాది కూడా గుంటూరు కారం, ఉస్తాద్ భగత్ సింగ్ వంటి సినిమాలతో ఇదే హవా కొనసాగించనుంది శ్రీలీల. అయితే సినిమాలపై ఆమెకు ఎంత ఆసక్తిగా ఉందో? చదువు అన్నా అంతే ఆసక్తి. అందుకే డాక్టర్ కుటుంబం నుంచి వచ్చిన అమ్మడు డాక్టర్ కావాలనుకుంది. ఈ నేపథ్యంలో చదువును ఎక్కడా అశ్రద్ధ చేయలేదు. ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు ఎంబీబీఎస్ పూర్తిచేసే పనిలో ఉంది. ప్రస్తుతం ఎంబీబీఎస్ చివరి ఏడాది పరీక్షలు రాస్తోంది. ఈ నెల 18 నుంచి 24 వరకూ ముంబయిలో ఎంబీబీఎస్ పరీక్షలు కావడంతో, షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి ముంబయి చెక్కేసింది ఈ ముద్దుగుమ్మ. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణురాలైతే యాక్టర్స్ శ్రీలీల కాస్తా డాక్టర్ శ్రీలీలగా మారుతుందన్నమాట.

## రఘుతాతాలో నవ్విస్తా..

కీర్తిసురేశ్ తెలుగు సినిమాలకు బ్రేక్ ఇచ్చేసి వరుసగా తమిళ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నది. త్వరలోనే ఆమె నటించిన 'రఘు తాతా' సినిమా విడుదల కానుంది. సుమన్‌కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం పూర్తిస్థాయి కామెడీ సినిమా అని తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ని ఈ రోజు విడుదల చేశారు. ఇందులో కీర్తిసురేశ్ ఎయిటీస్‌లోని అమ్మాయిలా కనిపిస్తున్నది.'మహానటి' సినిమాలో సావిత్రిగా పాత లుక్‌లో కనిపించిన కీర్తి సురేశ్ మరోసారి 80దశకం నాటి లుక్‌లో కనిపించడం ఆసక్తిని కలిగిస్తున్న అంశం. త్వరలో విడుదల కానున్న ఈ సినిమా గురించి కీర్తి సురేశ్ మాట్లాడుతూ ' నా కెరీర్‌లో 'రఘు తాతా' ప్రత్యేకమైన సినిమా.





## పరారీలో బిగ్ బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్..?

తెలుగు బిగ్‌బాస్ ఫైనల్స్ రోజు జరిగిన దాడి ఘటనలో బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేసును సుమోటోగా తీసుకున్న పోలీసులు విచారణ జరిపిన అనంతరం ఈ దాడులకు ముఖ్య కారణం పల్లవి ప్రశాంత్ అని తేల్చారు. దీంతో ఈ కేసులో పల్లవి ప్రశాంత్‌ను ప్రధాన నిందితుడిగా(ఎ-1) కేసు నమోదు చేశారు. అలాగే అతని సోదరుడు, స్నేహితుడిని సైతం నిందితులుగా(ఎ-2, ఎ-3) నమోదు చేసి మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. అలాగే వీరికి సంబంధించిన రెండు కార్లను సీజ్ చేసినట్లు జూబ్లీహిల్స్ పోలీసులు వెల్లడించారు. ఇక ప్రస్తుతం పల్లవి ప్రశాంత్ పరారీలో ఉన్నట్లు తెలుస్తుంది.



## భీమవరంలో మెగాసందడి

మెగాస్టార్ చిరంజీవి భీమవరంలో ఉన్నారు. ఆయన నటిస్తున్న 'విశ్వంభర' చిత్రం తాజా షెడ్యూల్ భీమవరం పరిసరాల్లో జరుగుతున్నది. మామూలుగా చిరంజీవి బయటికొస్తే క్రౌడ్‌ని కంట్రోల్ చేయడం కష్టం. పైగా తూర్పుగోదావరి జిల్లా. అక్కడి జనాలకు ఆయనంటే అంతులేని అభిమానం. మరి ఆ ఏరియాలో మెగా షెడ్యూలంటే అక్కడి పోలీస్ యంత్రాంగానికి పెద్ద పనే. దొరబాబుగా వింటేజ్ మెగాస్టార్‌ని జనానికి చూపించటానికి దర్శకుడు మల్లిడి వశిష్ఠ సర్వశక్తులనూ ఒడ్డుతున్నాడు. ఇక్కడ జరిగే షెడ్యూల్‌లో కథలోని కీలక సన్నివేశాలతోపాటు ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్‌ని కూడా ప్లాన్ చేశారు వశిష్ఠ.

# కాలభైరవ స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శివ పంచాయాతన సహిత శ్రీ కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవుని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని బండి రమేష్ కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, మేడ్చల్



జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మధు మోహన్, ఏ.బ్లాక్ ఎస్సీ.డిపాటిమెంట్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న, జనరల్ సెక్రెటరీ మహేందర్, వైస్ ప్రెసిడెంట్స్ మాదరి శ్రీనివాస్, బాలరాజు మరియు ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశం కలిసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షిత చిట్యాల :**

హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ని మర్యాదపూర్వకంగా కలిసిన చిట్యాల మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ కోనేటి క్రిష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల మోహన్ ...

## తెలంగాణ మాదిగ హక్కుల దండరా ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

తెలంగాణ మాదిగ హక్కుల దండరా ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా తెలంగాణ మాదిగ హక్కు ల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జున్ను కనకరాజు మాదిగ అన్న తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ తెలంగాణ మాదిగ కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొనారు. కనకరాజు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మాదిగ సంఘాల ఆధ్వర్యంలో జంతర్ మంతర్ లో నిర్వహిస్తున్న ధర్నా చౌక్ లో కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మొన్న జరిగిన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ప్రధానమంత్రి మోడీ వచ్చి మాదిగల వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి మాట తప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగలను మాదిగ ఉపకులను విస్మరించారన్నారు. ఢిల్లీలో ధర్నా చేపట్టారు. ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లో బిజెపి ని ఓడిస్తామని పిలిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాలడుగు జనార్ధన్ మాదిగ గుడ్ల శ్రీను మాదిగ నారాయణ విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వదువుకు పుస్తె మట్టెల బహుకరణ ..



**నంగునుర్, అక్షిత ప్రతినిది:**

నంగునూర్ గ్రామానికి చెందిన నిరుపెద కుటుంబమైన దండెబోయిన భాగ్య సత్తయ్య ముదిరాజ్ దంపతుల కూతురు స్వాతి వివాహానికినంగునూర్ గ్రామ సర్పంచ్ చౌదుచెర్ల మమత జయపాల్ రెడ్డి దంపతులు పుస్తె మట్టెలనుబుధవారం వధువు తల్లి దండ్రులకు బహుకరించారు. అనంతరం సర్పంచ్ మమత మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడం వల్ల సంతృప్తిగా ఉందన్నారుమాజి మంత్రి హరీష్ రావు సహకారంతో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వధువు కుటుంబ సభ్యులు, ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కమతం రాఘవయ్య వర్ధంతి వేడుకలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ మండల పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కామ్రేడ్ కమతం రాఘవయ్య వర్ధంతి వేడుకలను తమ్మర స్టేజి రాఘవయ్య స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మున్సిపల్ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కమతం రాఘవయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించాడని అదేవిధంగా 30 సంవత్సరాలుగా తమ్మర సర్పంచ్ గా గ్రామంలో ఎన్నో సేవలు అందించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పోతురాజు సత్యనారాయణ గొట్టముక్కల కోటి నారాయణ కమతం పుల్లయ్య ఏఐటీయూసీ నాయకులు జీవి రాజు కోటేశ్వరరావు సుందరయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జిగా బండి రమేష్.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ కుకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జిగా బండి రమేష్ నియమితులైన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మియాపూర్ లోని తన పార్టీ కార్యాలయంలో బండి రమేష్ ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనీ అధికారంలో తీసుకు వచ్చేందుకు కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్యకర్త కృషి చేయడం వల్లే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వివరించారు. అదే స్థాయిలో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందే విధంగా చూసే బాధ్యత కూడా ప్రతి కార్యకర్తపై నాయకులపై ఉందని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ ,గంటా శ్రీనివాస్,రేష్మ,నలిని కాంత్,రాజేష్ ,కర్రమ్మ , స్వరూప ,వాజిద్ పాషా,నహీం, మహమ్మద్ కాజా,రామ్ మోహన్ రావు,నాగేశ్వరరావు,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై వెళ్తున్న వ్యక్తి ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు కింద పడి మృతి



**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 20**

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘట్కేసర్ బస్టాండ్ వద్ద బుధవారం ఫిర్జాదిగూడ మున్సిపాలిటీ మేడిపల్లికి చెందిన అనూక్ కుమార్ (52) తన రెండవ కుమార్తె స్వాతి(20)ని ఘట్కేసర్ మున్సిపాలిటీలోని సంస్కృతి కళాశాలకు మోటార్ బైక్(ఏపీ10 ఏఎస్ 2998) పైన తీసుకెళ్తుండగా ఘట్కేసర్ బస్టాండ్ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు కింద పడగా అతనిపై నుంచి ఆర్టీసీ చెంగిచెర్ల డిపో కి చెందిన బస్సు(టీఎస్ 08 జెడ్ 0030 ) ముందు టైర్ వెళ్ళింది. స్థానికులు వెంటనే స్పందించి అనుక్ కుమార్ ని ఘట్కేసర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు మృతుడు అనూక్ కుమార్ కు భార్య ,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కళ్ళముందే బస్సు టైర్ కింద పడి చనిపోయిన తండ్రిని చూసిన కుమార్తె స్వాతి బోరున విలపిస్తున్న దృశ్యం పలువురుని కలిచివేసింది. ప్రమాద విషయం తెలుసుకున్న సంస్కృతి కాలేజీ విద్యార్థులంతా ఒక్కసారిగా సంఘటన స్థలానికి చేరుకున్నారు ఆర్టీసీ డ్రైవర్ పైన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. స్వాతి ఫిర్యాదు మేరకు ఘట్కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు.

## దళారి సక్సెస్ మీట్ లో డైరెక్టర్ కచిడి గోపాల్ రెడ్డిని ప్రశంసించిన భేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పివిఆర్ మాల్ ఎర్రమంజిల్ సినిమా హాల్లో దళారి చిత్రం చూసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ దళారి చిత్ర దర్శకుడు కచిడి గోపాల్ రెడ్డి ని ప్రశంసల వెల్లువలో ముంచెత్తాడు. విజయవంతమైన దళారి చిత్రంలో నాకు ఒక క్యారెక్టర్ ఇచ్చి ప్రోత్సహించినందుకు దర్శకుడు గోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. విభిన్నమైన కథాంశంతో దళారి వ్యవస్థ పై రూపొందిన సినిమాలో కథ, స్క్రీన్ ప్లే డైలాగులతో సినిమాను దర్శకుడు నడిపించిన విధానం అమోఘంగా ఉంది అని అన్నారు. సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ మరియు సంగీతం సినిమాకు ప్లస్ అయ్యాయని అన్నారు. ప్రధాన పాత్రలు పోషించిన రాజీవ్ కనకాల, షకలక శంకర్ అద్భుతమైన ప్రదర్శన చేశారు. సినిమా చాలా బాగుంది అని అన్నారు. అందరూ దళారి సినిమా చూడాలని ఆదరించాలని అన్నారు. అద్భుతమైన సినిమాలు రూపొందించినందుకు దళారి దర్శకులు కచిడి గోపాల్ రెడ్డి నిర్మాత వెంకట్ రెడ్డి, సంగీత దర్శకులు రాజ్ కుమార్, మరియు నటీనటులు టీమ్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి...రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీ తో పాటు ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై బుధవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంలోనీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు, పర్మార్ పింకెశ్ కుమార్, రోహిత్ సింగ్, లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో



పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని లాంటివి మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జనగామ, స్టేషన్ ఘన్పూర్, ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి రవీందర్, సంబంధిత శాఖ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను తిరిగి బాధితునికి అప్పగించిన ఎస్ఐ



**చేర్యాల, డిసెంబర్ 20 అక్షిత ప్రతినిధి:**

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని, తిరిగి బాధితునికి అప్పగించిన చేర్యాల ఎస్ఐ దామోదర్. ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన జాల సంజీవరెడ్డి అనే వ్యక్తి తన రెడ్మీ మొబైల్ ఫోను ను 28.07.2023 న పోగొట్టుకోగా, ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెబ్సైట్ ద్వారా ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుండి ఫోన్ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి బుధవారం చేర్యాల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు సమక్షంలో సెల్ ఫోన్ ను అందజేశామని ఎస్ఐ తెలిపారు.

## ఎంపిఎల్ కంపెనీ విస్తరణను నిలిపివేయాలి: దేశ బోయిన నరసింహ

**అక్షిత, చిట్యాల:**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపిఎల్ కంపెనీ విస్తరణను నిలిపివేయాలని డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు దేశ బోయిన నరసింహ బుధవారం తాసిల్దార్ దశరథకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిమినేడు గ్రామ పంచాయతీ పరిధిలో 2006 లో నిర్మించినటువంటి ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి వచ్చే కాలుష్యం వల్ల చుట్టుపక్కల ఉన్న బొంగొని చెరువు, పిట్టంపల్లి, పేరేపల్లి గ్రామాలు కలుషితమై ప్రజలు అనారోగ్యాలకు గురవడంతో పాటు పంట పొలాలు దెబ్బతింటున్నాయని, కంపెనీ విడుదల చేసే డస్ట్ వలన గ్రామాలు మసిబారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణానికి హాని కలుగజేసే విధంగా మారిన కంపెనీని మూసి వేయించి యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కంపెనీ విస్తరణ కోసం జనవరి 19న నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని ఆయన కోరారు..

## బిఆర్ఎస్ కౌన్సిలర్ పార్టీకి రాజీనామా:

**అక్షిత , చిట్యాల**



చిట్యాల మున్సిపల్ 9వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య బుధవారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. సందర్భంగా ఆయన వ్యక్తిగత కారణాల చేత తాను బిఆర్ఎస్ పార్టీకి సేవలు అందించలేక పోతున్నానని ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో తన రాజకీయ కార్యక్రమాల గురించి తనకు ఓట్లు వేసి గెలిపించిన ఓటర్ల, అభిమానుల సలహా, సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటానని తెలిపారు..

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం, 21 డిసెంబర్ 2023
పేజీలు : 8

## పంచాయతీ రికార్డుల తనిఖీ



వార్త 8లో

# డిసెంబర్ 28 నుంచి రూ.500కు గ్యాస్ సిలిండర్



వార్త 5లో

## స్టార్టప్ ల రక్షణకు తీసుకున్న చర్యలేమిటీ... ?

-స్టార్టప్ లకు ఇస్తున్న ప్రోత్సహాలేమిటీ ?

-లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లికితపూర్వకంగా ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు



వార్త 7లో

## గిట్టుబాటు ధర రాకుంటే గోదాముల్లో నిల్వ చేసుకోవాలి



వార్త 8లో

## ఇందిరతోనే స్టేషన్ ఘనపూర్ ప్రగతి



వార్త 2లో

## దివ్యాంగులకు ఉపాధి శిక్షణ పై అవగాహన



వార్త 8లో

## బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:

ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19, 20న నల్లగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ విజేతలకు మిర్యాలగూడ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. గ్రూప్ ఈవెంట్ లో బాలికల జట్టు ప్రధమ బహుమతి సాధించగా, సింగిల్ లో వి. శశాంక్ బంగారు పతకం సాధించారు. బాలికల విభాగంలో జి. చందన, పి.వెంకటసాయి వైష్ణవి మిర్యాలగూడ వారు జిల్లా నుండి ఎంపికయ్యారు. వారిని జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి వాసుదేవరావు, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్, మిర్యాలగూడ గౌరవ అధ్యక్షులు పి. నవీన్, డాక్టర్ అంజయ్య, కోచ్ రామ కృష్ణలు అభినందనలు తెలిపారు. సూర్య రైస్ మిల్లు యాజమాన్యం వారికి రైస్ బ్యాగ్స్ అందజేసి అభినందించారు.





వార్త 2లో

## ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి ... ఎమ్మెల్యే బిఎల్ఆర్



## వివాహ వేడుకలో బీఆర్ఎస్ యువనేత సిద్దార్థ

వార్త 8లో

# తప్పుల తడకగా ఆర్థిక శ్వేతపత్రం.. గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే ధోరణే ఎక్కువగా ఉంది : హరీశ్‌రావు



**అక్షిత ప్రతినిధి :**

రాజకీయ కారణాల రీత్యా కాంగ్రెస్ నాయకులు ఒప్పుకున్నా.. ఒప్పుకోకపోయినా.. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా బలపడటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం బలమైన పునాదులు వేసిందని హరీశ్‌రావు అన్నారు. సువిశాలమైన ప్రగతి దారులను నిర్మించిందన్నారు. కొత్త ప్రభుత్వం ఆ దారుల వెంట ముందడుగు వేస్తూ ప్రజలే కేంద్రంగా పనిచేయాలన్నారు. రాజకీయ కక్షల చుట్టూ పరిభ్రమించే వైఖరికి భిన్నంగా.. అభివృద్ధి కక్షలో పరిభ్రమిస్తే వారికి మంచిది.. ప్రజాస్వామ్య వ్యవస్థలకు మంచిదని సూచించారు. కానీ ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు.. శ్వేతపత్రం తీరును చూస్తుంటే ప్రజలు, ప్రగతి అనే కోణం కన్నా.. రాజకీయ ప్రత్యర్థులపై దాడి, వాస్తవాల వక్రీకరణ కోణమే కనిపిస్తుందన్నారు.ఆర్థిక శ్వేతపత్రం పేజి 5లో కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి బడ్జెట్ అంచనా–వ్యయాలకు సంబంధించి కాగ్ రిపోర్టు చూశామని హరీశ్‌రావు తెలిపారు. అందులో బడ్జెట్ అంచనా 2,31,142 కోట్లు ఉంటే.. 2,31,642 కోట్లుగా చూపించారన్నారు. వ్యయాల్లో కూడా 2,61,932 కోట్లు అని చూపించారని.. కాగ్ రిపోర్టు ఆధారంగా 2,54,525 కోట్లు ఉందన్నారు. అంటే.. దాదాపు 7 వేల కోట్ల ఎక్సపండిచర్ ఎక్కువగా చూపించారని తెలిపారు. మొత్తంగా తప్పుల తడకగా వివరాలు పొందుపరిచారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ధోరణి ఇందులో కనిపిస్తుందన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి ... ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం బిఎల్ఆర్ ని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం(టిజియుఎస్) ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు జిఓ 317, ప్రతి నెల ఒకటిన జీతం, సిపిఎస్ రద్దు, కొత్త పిఆర్సి పెండింగ్ లో ఉన్న 3 డిఏలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్రెడ్డి,17 వార్డు కౌన్సిలర్ రవినాయక్ , తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులునాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.తిరుపతినాయక్, మండల విద్యాధికారులు మాలోతు. బాలాజీనాయక్, చత్రు నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, .ధర్మానాయక్, సైదా నాయక్, బాలునాయక్, వెంకన్ననాయక్, భీమ్లానాయక్, టిజియుఎస్ డివిజన్ నాయకులు స్కైలాబ్ నాయక్, శంకర్ నాయక్, హరి నాయక్, గిరినాయక్, హేమానాయక్, సక్రనాయక్, శ్రీనివాస్రావు, హరి నాయక్, రాందాస్నాయక్,. వెంకన్నానాయక్, చీనానాయక్, మంగ్లనాయక్, రామునాయక్, జగన్నాయక్, వాల్యానాయక్, కృష్ణనాయక్, కురువానాయక్, బద్దు నాయక్, సీతారాములు నాయక్, లాలూనాయక్, కృష్ణ, భూపతినాయక్ తదితులున్నారు.

# ఇందిరతోనే స్టేషన్ ఘనపూర్ ప్రగతి

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**స్టేషన్ ఘనపూర్, అక్షిత ప్రతినిధి :**

స్టేషన్ ఘనపూర్ లోని సీనియర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులను కలిసిన వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇందిరా నాయకత్వం నియోజకవర్గ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తారని స్టేషన్ ఘన్పూర్ కి కావలసిన సదుపాయాలని నెరవేరుస్తరని నాయకులు అందరూ కూడా కష్టపడి పనిచేయాలని అన్నారు. ఇందిరాకి అందుబాటులో ఉండాలని ప్రజలకి ఏ సమస్యలు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. స్థానిక ప్రజలకి రావలసిన పథకాలని ఇందిరా ప్రజలకు అందేలా చేస్తారని రామకృష్ణ అన్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొందయ్యాతో చాల సేపు రామకృష్ణ ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్య నాయకులు శ్రీనివాస్ జిల్లా నాయకులు సాంబయ్య భాస్కర్ ప్రకాష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ వేలంలో పొరపాటు.. తప్పుడు ప్లేయర్‌ను కొన్న పంజాబ్ కింగ్స్..

**దుబాయ్, అక్షిత ప్రతినిధి :**

వచ్చే ఏడాది ఐపీఎల్ కోసం మంగళవారం ఆటగాళ్ల వేలం జరిగిన విషయం తెలిసిందే. అయితే ఆ వేలంలో పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ పొరపాటు చేసింది. అనుకోకుండా తప్పుడు ప్లేయర్‌ను కొనుగోలు చేసింది. 20 లక్షల బేస్ ప్రైజ్‌లో భారత క్రికెటర్ శశాంక్ సింగ్‌ను ఆ ఫ్రాంచైజీ సొంతం చేసుకున్నది. నిజానికి పంజాబ్ కింగ్స్ ఆ క్రికెటర్ పట్ల ఆసక్తి చూపలేదు. కానీ పొరపాటు పడ్డ ప్రీతి జింతా టీమ్.. శశాంక్‌ను కొనేసింది. ఇదంతా వేలం జరుగుతున్న సమయంలో క్షణాల్లో జరిగిపోయింది. పంజాబ్ యాజమాన్యం పొరపాటను గ్రహించినా.. అప్పటికే ప్లేయర్ అమ్ముడుకావడంతో.. వేలం వేసిన మల్లికా సాగర్ కూడా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేకపోయారు.వేలం టేబుల్‌పై కూర్చున్న ప్రీతి జింతా, నెస్ వాదియా పొద్ద పొరపాటే చేశారు. చత్తీస్‌ఘడ్ ప్లేయర్ శశాంక్ సింగ్‌ను ఇష్టం లేకున్నా కొనాల్సి వచ్చింది. వేలం వ్యూహంలో పొరపాటు జరిగినట్లు ఆ తర్వాత పంజాబ్ ఫ్రాంచైజీ అంగీకరించింది. గుర్తింపులేని ఆటగాళ్ల కోసం వేలం జరుగుతున్న సమయంలో శశాంక్ సింగ్‌ను కొనేశారు. టీమ్‌తో డిస్కస్ చేసిన తర్వాత ప్రీతి జింతా వేలంలో పాల్గొన్నది. అయితే శశాంక్‌ను కొనేందుకు మిగితా ఫ్రాంచైజీలు ఆసక్తి చూపలేదు. దీంతో క్షణాల్లోనే శశాంక్‌ను పంజాబ్ జట్టు కైవసం చేసుకున్నది. మరో ప్లేయర్‌కు బదులుగా శశాంక్‌ను ఖరీదు చేసినట్లు నెమ్మదిగా ప్రతీ జింతా టీమ్ గుర్తించింది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. ప్లేయర్ అమ్ముడుపోయిన తర్వాత ఏం చేసేది లేదని మల్లిక అన్నారు. ప్లేయర్ మీద ఇష్టం లేకున్నా.. పంజాబ్ అతన్ని జట్టులో చేర్చుకోవాల్సి వచ్చింది.



# రైలు కిందపడి విద్యార్థి ఆత్మ హత్య

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

రైలు కిందపడి పదవ తరగతి విద్యార్థి గుంటిపల్లి శ్రీనాథ్ (15) ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం తెల్లవారుజామున మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన శ్రీనాథ్ మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఉంటున్నాడన్నారు. మంగళవారం రాత్రి వరకు స్నేహితులతో కలిసి ఉన్న శ్రీనాథ్ తెల్లవారుజామున హాస్టల్ ప్రహరీ గోడ దూకి వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు తోటి విద్యార్థులు తెలిపారు.

# మూక హత్యకు పాల్పడితే మరణ శిక్ష.. దేశద్రోహం చట్టం రద్దు

**న్యూఢిల్లీ,** అక్షిత ప్రతినిధి :



దేశంలో నేర న్యాయ వ్యవస్థను పునరుద్ధరించాలన్న లక్ష్యంతో కొత్త నేర చట్టాలు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ప్రతిపాదిత చట్టాలు శిక్షకు బదులుగా న్యాయం జరుగడంపై దృష్టిసారిస్తాయని లోక్‌సభలో అన్నారు. భారతీయ శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యం బిల్లులను లోక్‌సభలో బుధవారం ఆమోదించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. కొత్త నేర చట్టాల ప్రకారం మూక హత్యకు పాల్పడిన వారికి మరణశిక్ష విధిస్తారని హెచ్చరించారు. అలాగే గాంధీ, తిలక్, సర్దార్ పటేల్ వంటి ఎందరో స్వాతంత్ర్య సమరయోధులను అనేక ఏళ్లు జైలులో ఉంచిన బ్రిటీష్ వలస పాలన నాటి దేశ ద్రోహం చట్టాన్ని రద్దు చేసినట్లు చెప్పారు.కాగా, ప్రతిపాదిత కొత్త నేర చట్టాలు పోలీసు జవాబుదారీతనాన్ని బలోపేతం చేసే వ్యవస్థను తీసుకువస్తాయని అమిత్ షా తెలిపారు. అరెస్టయిన వ్యక్తుల వివరాలు ఇప్పుడు ప్రతి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేస్తారని, దీని కోసం నియమించిన పోలీస్ అధికారి ఈ రికార్డుల బాధ్యత చూస్తారని తెలిపారు. మానవుల అక్రమ రవాణా చట్టాలను లింగ తటస్థం చేశామన్నారు. 18 ఏళ్లలోపు బాలికపై అత్యాచారానికి పాల్పడితే, కొత్త చట్టాల ప్రకారం పోక్సో సమానమైన నిబంధనలు ఆటోమేటిక్‌గా అమలవుతాయని చెప్పారు. కొత్త చట్టాల్లో ఉగ్రవాదానికి నిర్వచనం, ఉగ్రవాదంపై వివరణ ఉంటుందన్నారు. ఇకపై ఆ చట్టాల్లోని లోపాలను ఎవరూ సద్వినియోగం చేసుకోలేరని అన్నారు.మరోవైపు హిట్ అండ్ రన్ కేసుల గురించి అమిత్ షా మాట్లాడారు. ప్రమాదానికి గురైన వ్యక్తిని డ్రైవర్ ఆసుపత్రికి తీసుకెళితే తక్కువ శిక్ష ఎదుర్కొంటారని తెలిపారు. అయితే హిట్ అండ్ రన్ కేసుకు ఎక్కువ శిక్ష పడుతుందని చెప్పారు. సకాలంలో కేసుల విచారణ జరిగేలా చూసేందుకు ప్రతిపాదిత చట్టాల్లో మార్పులు చేశామన్నారు. నిందితులు నిర్దోషిగా విడుదల కావడానికి ఏడు రోజుల గడువు ఉంటుందన్నారు. న్యాయమూర్తి ఆ ఏడు రోజుల్లో విచారణ జరపాల్సి ఉంటుందని, గరిష్టంగా 120 రోజుల్లో కేసు విచారణకు వస్తుందని వివరించారు.కాగా, గతంలో బెయిల్ కోసం కాలపరిమి లేదని అమిత్ షా తెలిపారు. కొత్త నేర చట్టాల ప్రకారం నేరం జరిగిన 30 రోజులలోపు నేరాన్ని అంగీకరించినట్లయితే శిక్ష తక్కువగా ఉంటుందని తెలిపారు. అయితే విచారణ సమయంలో పత్రాలు సమర్పించే నిబంధన లేదన్నారు. 'అన్ని పత్రాలు 30 రోజులలోపు సమర్పించడాన్ని తప్పనిసరి చేసాం. ఇందులో ఎలాంటి జాప్యం ఉండకూడదు' అని అన్నారు.ప్రతిపాదిత కొత్త నేర చట్టాల ప్రకారం ఒక వ్యక్తి ఫిర్యాదు చేసిన తర్వాత మూడు రోజుల్లో లేదా గరిష్టంగా 14 రోజులలోపు ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి ఉంటుందని అమిత్ షా తెలిపారు. 'మూడు సంవత్సరాల నుంచి ఏడేళ్ల వరకు శిక్షార్హమైన కేసుల్లో ప్రాథమిక దర్యాప్తును 14 రోజులలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. అంటే గరిష్టంగా 14 రోజులు లేదా మూడు రోజులలోపు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాల్సి ఉంటుంది' అని అన్నారు.

# సస్పెండ్ అయిన ఏపీ అధికారితో శ్వేతపత్రం ప్రిపేర్ చేయించారు : హరీశ్‌రావు

అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం తప్పుల తడకగా ఉందని హరీశ్‌రావు అన్నారు. ఈ శ్వేతపత్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యయం– తెలంగాణ వాటా కింద 1956–57 నుంచి 2013–14 వరకు 41.68 శాతం ఖర్చు చేసినట్లు గంపగుత్త లెక్క తీశారని తెలిపారు. ఈ లెక్కలు శుద్ధ తప్పు అని హరీశ్ రావు కొట్టిపారేశారు. కావాలంటే దీనిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. మొత్తం లెక్కలు తీసి.. నిజానికి ఎంత ఖర్చయ్యిందో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. తమకు అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణ అధికారులపై నమ్మకం లేక.. రిటైర్డ్ అధికారి.. సస్పెండ్ అయిన ఏపీ అధికారులతో ప్రిపేర్ చేయించారని అన్నారు. ఆ వివరాలు, వాస్తవాలను అవసరం వచ్చినప్పుడు బయట పెడతామని తెలిపారు.ఈ మొత్తం రిపోర్టు చూస్తే.. ఏ అంశాల్లో గత ప్రభుత్వాన్ని తప్పు పట్టొచ్చో.. ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నామో చూపించాలో.. తమకు కన్వినెంట్‌గా ఉన్న దాన్ని బట్టి రెడీ చేయించినట్లు కనబడుతుందని హరీశ్‌రావు అన్నారు. గత పదేండ్లలో చాలా రంగాల్లో ప్రగతి సాధించిందని. అనేక విషయాల్లో మెరుగ్గా ఉన్నామని తెలిపారు. కానీ వాటిని ఈ రిపోర్టులో చూపించకుండా.. తమకు కన్వినెంట్‌గా తయారు చేయించారని విమర్శించారు.'సాధారణంగా అప్పులను డెడ్ టు జీఎస్‌డీపీ రేషియో చూస్తాం.. కానీ ఈ టేబుల్‌ను ఇందులో పెట్టకుండా డెడ్ టు రెవెన్యూ రిసిప్ట్‌ను చూపించారు. జాతీయంగా అయినా.. అంతర్జాతీయంగా అయినా అప్పులను డెడ్ టు జీఎస్‌డీపీ రేషియోలో కొలుస్తారు. కానీ ఇందులో ఆ టేబుల్‌ను ఎక్కడా చూపించలేదు. అది కూడా ఒక కరోనా సంవత్సరాన్ని తీసుకుని.. దాని ప్రకారం చూపించే ప్రయత్నం చేశారు. వాస్తవానికి రిజర్వ్ బ్యాంక్ లెక్కల ప్రకారం.. డెడ్ టు జీఎస్‌డీపీ రెషియో చూస్తే అప్పులు తక్కువ తీసుకున్న రాష్ట్రాల్లో కింద నుంచి ఐదో స్థానంలో ఉన్నాం. అంటే మనకంటే 22 స్థానాలు తెలంగాణ కంటే ఎక్కువగా తీసుకున్నాయి. మనకంటే ఎక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రాలు కూడా ఉన్నాయి. మొన్నటిదాకా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో 2022–23 నాటికి 537013 కోట్ల అప్పు.. కర్ణాటక కూడా 535157 కోట్లు ఉన్నాయి. కానీ ఇవన్నీ చూయించకుండా.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.' అని హరీశ్‌రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత తొమ్మిదేండ్లలో 3,36,916 కోట్ల రూపాయల క్యాపిటల్ ఎక్సపెండిచర్ జరిగిందని.. కానీ దీన్ని ఆ రిపోర్టులో చూపించే ప్రయత్నం చేయరని హరీశ్‌రావు అన్నారు. ఇవాళ ఎంత క్యాపిటల్ ఎక్సపెండిచర్ జరిగింది? ఈ డబ్బంతా ఎటు పోయింది? అంటే రేపటి రాష్ట్ర అవసరాల కోసం.. రేపటి భవిష్యత్తు తరాల కోసం ఆస్తుల కల్పన చేసే ప్రయత్నం చేశామని వివరించారు. కానీ ఇంత పెద్ద ఎత్తున క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్ జరిగిందని ఆ నివేదికలో చూపించలేదన్నారు. పక్షపాత నివేదికను చూపించే ప్రయత్నం చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయ వనరుల అభివృద్ధిలో దేశానికే తలమానికంగా తెలంగాణను నిలిపామని హరీశ్ రావు తెలిపారు. కానీ దాన్ని ఇందులో చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన ఆదాయం ఎట్ల పెరిగింది? ఆస్తుల కల్పన ఎట్ల పెరిగింది? క్యాపిటల్ ఎక్సపెండిచర్ ఎలా చేశాం? అనేవి చూపించకుండా.. తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగిందన్నారు. మెడికల్ అండ్ హెల్త్ విషయంలో 2014–15లో రాష్ట్ర బడ్జెట్‌లో 2,432 కోట్లు ఉంటే.. ఈ ఏడాది బడ్జెట్‌లో 12,161 కోట్లు కేటాయించామని తెలిపారు. అంటే వైద్య, ఆరోగ్య రంగంలో బడ్జెట్ దాదాపు 6 రెట్లు పెంచి అద్భుతమైన ప్రగతి సాధించామని తెలిపారు.



# లోక్‌సభలో ఇండియా కూటమి బలం 40 మంది ఎంపీలే..! సోనియా, రాహుల్ సహా మిగిలింది ఎవరు?

**అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభలో ఎంపీ సస్పెన్షన్ ప్రక్రియ కొనసాగుతున్నది. మరో ఇద్దరు ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ బుధవారం సస్పెండ్ అయ్యారు. దీంతో సస్పెండ్ అయిన ఎంపీల సంఖ్య 97కి చేరుకుంది. గత గురువారం నుంచి పార్లమెంట్ ఉభయ సభల్లో సస్పెండ్ అయిన ఎంపీల సంఖ్య 143కు పెరిగింది. సస్పెన్షన్‌తో ప్రస్తుతం సభలో ఆరు పార్టీలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. అదే సమయంలో మూడు పార్టీలకు ఒక్కో సభ్యుడు మాత్రమే మిగిలారు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు పదిమంది సభ్యులు మాత్రమే ఉన్నారు. 24 మంది సభ్యులున్న డీఎంకేకు ఎనిమిది మంది, 22 ఎంపీల బలమున్న టీఎంసీకి తొమ్మిది మంది సభ్యులు మాత్రమే సభకు హాజరయ్యే అవకాశం ఉన్నది.

**కాంగ్రెస్‌కు మిగిలింది పది మందే..**

ప్రస్తుతం లోక్‌సభలో కాంగ్రెస్‌కు 48 మంది సభ్యులున్నాయి. సస్పెండ్ అయిన 95 మంది ఎంపీల్లో 38 మంది కాంగ్రెస్‌కు చెందిన సభ్యులే. ఈ పరిస్థితుల్లో మిగతా శీతాకాల సమావేశాలకు కేవలం పది మంది మాత్రమే ఉన్నారు. ఇందులో అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, బస్తర్ ఎంపీ దీపక్ బైజ్, కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయిన పటియాల ఎంపీ ప్రణీత్ కౌర్, చింద్వారా ఎంపీ నకుల్ నాథ్, షిల్లాంగ్ ఎంపీ విన్సెంట్ పాల ఉన్నారు. కేరళ నుంచి ఎంకే రాఘవేంద్రన్, అండమాన్ నికోబార్ ఎంపీ కుల్దీప్ రాయ్ శర్మ, బెంగళూరు రూరల్ ఎంపీ డీకే సురేష్, ఒడిశా కోరాపుట్ ఎంపీ సప్తగిరి ఉల్కా ఉన్నారు.

**డీఎంకే ఎంపీల్లో మూడింట రెండొంతుల మంది సస్పెన్షన్**

భారత్ కూటమిలో చేరిన 28 పార్టీల్లో కాంగ్రెస్ తర్వాత అత్యధికంగా ఎంపీలున్నారు. లోక్‌సభలో 24 మంది ఎంపీలుండగా.. ఇందులో 16 మంది సస్పెండ్‌కు గురయ్యారు. సస్పెండ్ అయిన ఎంపీల్లో ఏ రాజా, దయానిధి మారన్, టీఆర్ బాలు, కనిమొళి తదితర నేతలు ఉన్నారు. పార్టీలోని మూడింట రెండొంతుల మంది ఎంపీలు సస్పెన్షన్‌కు గురైన తర్వాత ఎనిమిది మంది ఎంపీలు మాత్రమే సభా కార్యక్రమాల్లో పాల్గొనే వీలున్నది. ఇందులో ఎంపీలో ఏకేపీ చినరాజ్, ఎస్ జ్ఞానతీరవీయం, డీ మురుగన్ కతిర్ ఆనంద్, డాక్టర్ టీఆర్ పరివేందర్, డాక్టర్ గౌతమ్ సిగ్‌మణి, టీఆర్‌వీఎస్ రమేశ్, డాక్టర్ డీ రవికుమార్, కేఎస్ సుందరం ఉన్నారు.

**టీఎంసీ నుంచి 13 మంది ఔట్..**

తృణమూల్ కాంగ్రెస్‌కు తొమ్మిది ఎంపీలు సభలో మిగిలారు. ఆ పార్టీ 22 మంది సభ్యులు ఉండగా.. 13 మంది సస్పెండ్‌కు గురయ్యారు. సస్పెండ్ అయిన ఎంపీల్లో సౌగత రాయ్, సుదీప్ బందోపాధ్యాయ వంటి కీలక నేతలే ఉన్నారు. మిగిలిన తొమ్మిది మంది ఎంపీల్లో పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, శతృఘ్న సిన్హా, మిమీ చక్రవర్తి, సిసిర్ అధికారి, దివేందు అధికారి, దీపక్ అధికారి, నుస్రత్ జహాన్, చౌరత్ జహాన్, అబు తాహిర్ ఖాన్, అపరూప పొద్దార్ ఉన్నారు. ఇందులో ఎంపీ సిసిర్ అధికారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు టీఎంసీ విజ్ఞప్తి చేసింది. స్పీకర్ వద్ద అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉన్నది.

**జేడీయూకు ఐదుగురు..**

లోక్‌సభలో జేడీయూకి 16 మంది ఎంపీలు ఉన్నారు. వీరిలో ఇప్పటి వరకు 11 మంది ఎంపీలు సస్పెన్షన్‌కు గురయ్యారు. పార్టీకి చెందిన ఐదుగురు ఎంపీలు మాత్రమే ఇప్పుడు సభా కార్యక్రమాలకు హాజరవనున్నారు. వీరిలో కవితా సింగ్, సునీల్ కుమార్ పింటు, విజయ్ కుమార్, అజయ్ కుమార్ మండల్, రాంప్రీత్ మండల్ ఉన్నారు. అలాగే ఐదుగురు ఎన్సీపీ ఎంపీల్లో ముగ్గురు సస్పెండ్ అయ్యారు. మిగిలిన ఇద్దరు ఎంపీల్లో ఒకరైన అజిత్ పవార్ వర్గానికి చెందిన ఎంపీ ఉన్నారు. సభా కార్యక్రమాల్లో ఇద్దరు ఎన్సీపీ ఎంపీలు శ్రీనివాస్ పాటిల్, సునీల్ తట్కరే హాజరవనున్నారు.

**ఈ పార్టీల నుంచి ఒక్కో ఎంపీయే..**

లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీకి ముగ్గురు ఎంపీలున్నారు. వీరిలో ఇద్దరు డింపుల్ యాదవ్, హెచ్‌టీ హసన్ సస్పెండ్ చేశారు. ఆ పార్టీకి మిగిలిన ఏకైక ఎంపీ షఫీకర్ రహ్మాన్ బుర్కే. ఇక జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన ముగ్గురు ఎంపీల్లో ఇద్దరు సస్పెండ్‌కు గురయ్యారు. వీరిలో ఫరూఖ్ అబ్దుల్లా, హస్నైన్ మసూది ఉన్నారు. మహ్మద్ అక్బర్ లోన్ ఆ పార్టీకి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించనున్నారు. సీపీఐకి ఇద్దరు ఎంపీలు ఉండగా.. ఒకరు సస్పెండ్ అయ్యారు. సెల్వరాజ్ మునియ మాత్రమే సభకు హాజరవనున్నారు.

కేరళ పార్టీ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ సీపీఎంలకు లోక్‌సభలో ముగ్గురు చొప్పున ఎంపీలు ఉన్నారు. ఇందులో ఇద్దరు చొప్పున ఎంపీలు సస్పెండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కేరళ కాంగ్రెస్ (ఎం), వీసీకే, ఆర్ఎస్‌పీలకు చెందిన ఎంపీలు ఒక్కో ఎంపీ చొప్పున లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ఈ ఎంపీలలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సుశీల్ కుమార్ రింకూ, కేరళ కాంగ్రెస్ (ఎం)కి చెందిన సీ థామస్, వీసీకేకి చెందిన థోల్ తిరుమావళవన్, ఆర్ఎస్‌పికి చెందిన ఎన్‌కె ప్రేమచంద్రన్ సభ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కేరళ కాంగ్రెస్ (ఎం)కి చెందిన సీ థామస్ బుధవారం సస్పెండ్ అయ్యారు.

**సస్పెండ్ కానీ కూటమిలో పార్టీలు ఇవే..**

ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన ఎంపీలు మాత్రం సభకు హాజరవనున్నారు. శివసేన (యూబీటీ), జార?ండ్‌కు చెందిన జేఎంఎం సైతం ప్రతిపక్ష కూటమిలో భాగమే. ఈ రెండు పార్టీల నుంచి ఒక్క ఎంపీని కూడా సస్పెండ్ చేయలేదు. శివసేన (యూబీటీ)కి ఆరుగురు లోక్‌సభ ఎంపీలు ఉన్నారు. అదే సమయంలో జేఎంఎంకు ఒకే ఒక ఎంపీ ఉన్నారు. ఈ రెండు పార్టీల ఎంపీలతో సహా, భారత కూటమికి చెందిన 44 మంది ఎంపీలు మాత్రమే సభా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉన్నది. కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయిన ప్రణీత్ కౌర్, టీఎంసీ రెబల్ సిసిర్ అధికారి, ఎన్‌సీపీ అజిత్ గ్రూపునకు చెందిన దివెందు అధికారి, సునీల్ తట్కరే పోను మినహాయిస్తే ఇండియా కూటమి బలం 40కి తగ్గింది.



# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ






## నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో గల గాలి రమేష్ నాయుడు సన్నిధానం లో అయ్యప్ప నామస్మరణతో పడిపూజ ఘనంగా నిర్వహించారు. సన్నిధానం నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు తన స్థలంలో బుధవారం మహా పడిపూజ మహోత్సవం స్వాములకు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు .వేద పండితులు విష్ణుబోట్ల. హరి ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలతో శివుడికి, అయ్యప్ప స్వామికి, నవరస,పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా తీరొక్క పూలతో అలంకరించి ఊరేగించారు.విశేష హారతులు, నీరాజన మంత్రపుష్పాలు, 18 మెట్లకు జ్యోతులు వెలిగించి అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన పలువురు అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప భక్తి గీతాలు ఆలపించి భక్తి పారవశ్యంలో నృత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# డిసెంబర్ 28 నుంచి రూ.500కు గ్యాస్ సిలిండర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిది


కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన ఈ నెల 28 నుంచి మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్?ను రూ.500కు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్రంలో ఒక కోటి 20 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. నెలకు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. మహాలక్ష్మి పథకం అమలుకు ఎంత లేదన్నా ఏడాదికి దాదాపు రూ. 3 వేల కోట్లకు పైగా ప్రభుత్వంపై భారం పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇందులో భాగంగా సివిల్ సప్లయ్??? డిపార్ట్‌మెంట్ అధికారులు గైడ్?లైన్స్?ను వేగంగా ప్రిపేర్? చేస్తున్నారు. కస్టమర్లు ఎంత మంది ఉన్నారు.. ఎవరికి వర్తింప జేయాలి.. ప్రభుత్వంపై పడే భారం ఎంత..? అనే లెక్కలు తీస్తున్నారు.'రూ. 500కే సిలిండర్'? స్కీమ్?కు గైడ్?లైన్స్? రూపొందించే పనిలో సివిల్? సప్లయ్స్ ఆఫీసర్లు బిజీగా ఉన్నారు. కుటుంబ యూనిట్‌గా తీసుకోవాలా.. లేక మహిళల పేరుతో ఉన్న కనెక్షన్లకే సబ్సిడీ ఇవ్వాలా.. అనే దానిపై ప్రధానంగా చర్చ జరుగుతున్నది. కేవలం మహిళల పేరుతో గ్యాస్ కనెక్షన్లను లెక్కలోకి తీసుకుంటే.. అవి 70 లక్షల వరకు ఉన్నాయి. ఒక వేళ సర్కారు మహిళలకే ఇవ్వాలని మార్గదర్శాలు ఇస్తే గ్యాస్ కనెక్షన్లలో 'నేమ్ చేంజ్' అనే ప్రొవిజన్ ఉండటంతో మిగతా కనెక్షన్లన్నీ మహిళల పేరుపై మార్చుకోవడానికి ఎల్పీజీ డీలర్ల వద్ద కస్టమర్లు క్యూ కట్టే చాన్స్? ఉంది. మహిళల పేరుమీదున్న కనెక్షన్లకే రూ. 500కు సిలిండర్? అని మార్గదర్శకాలు రూపొందించినా.. మిగతావాళ్లు కూడా 'నేమ్? చేంజ్' ఆప్షన్?ను ఉపయోగించుకుంటారన్న వాదన వినిపిస్తున్నది.



# పోలీస్ నియామకాల్లో అర్హత సాధించిన వారిని శిక్షణకు పంపించాలి

## బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి లింగంగౌడ్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



అర్హత సాధించిన పోలీసు అభ్యర్థులకు వెంటనే శిక్షణకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్, డీజీపీ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మార్చి 2022లో 16 వేల పోలీస్ కానిస్టేబుల్ నియామకాల కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని పరీక్షలను ఏప్రిల్ 2023లో నిర్వహించి ఆ తర్వాత అక్టోబర్ 5న ఫలితాలు విడుదల చేశారన్నారు. ఇంతవరకు రెండు నెలలు దాటుతున్న వారికి శిక్షణ ఇవ్వడం లేదని అర్హత సాధించిన పోలీస్ అభ్యర్థులు శిక్షణకోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే వారికి శిక్షణ ఇచ్చి పోలీసు నియామకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి వేడుకలు



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా సుభాష్ సెంటర్లో అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అదేవిదంగా రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గోదాస్ శిరీష పృధ్వి రాజ్ ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ బి వీరన్న ఎంపిటిసిలు వనం హర్షిని చంద్రశేఖర్ మొహమ్మద్ రెహాన్ మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు మాజీ ఎంపిటిసి రోజా లింగం మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు క్రాంతి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ అలీ మండల కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నాసర్ జైల్లా వెంకటేశం మొహమ్మద్ అకరం మేడి శంకరయ్య కొత్తపెల్లి అబ్రహం కుమార్ కేశవ్ దాస్ వెంకటేశం వినముల సందీప్ మొహమ్మద్ కరీం ఎల్ ప్రవీణ్ గొలుసుల ప్రసాద్ మోటి రమేష్ పల్లపు రవి మోటి మహేష్ మొహమ్మద్ అజార్ గోవర్ధన్ మహమ్మద్ రిజ్వాన్ లవణం సాయి గోదాసు సాయి అనిల్ ఉదయ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ పార్టీ 99 ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ పిలుపు





**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

సిపిఐ సీనియర్ నేత గణపతి ఈరోజు పార్టీ కార్యాలయం ముందర పార్టీ జెండా ఎగువేయిననంతరం ఆదిలాబాద్ పట్టణంలో బైక్ ర్యాలీ ఇరువాయించారు ఈ ర్యాలీని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ సిపిఐ జెండా ఊపి ప్రారంభించరు ఈ ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి నేతాజీ చౌక్,అంబేత్కర్ చౌక్, గాంధీ చౌక్, దేవిచంద్ చౌక్, అశోక్ రోడ్ ,ఓల్డ్ బస్టాండ్, వినాయక చౌక్, మీదుగా వెళ్లి తెలంగాణ చౌక్ లో అమరవీరుల స్థూపానికి పులా మాలలు వేసి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా సిపిఐ కార్యాలయం వరకూ నిర్వహించారు ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సిర్రదేవేందర్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి 26 వరకు జరుగు సిపిఐ 99 ఆవిర్భావ వేడుకలను పట్టణ మండల గ్రామ స్థాయిలలో అరుణ పతాకలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించినటువంటి సిపిఐ పార్టీ ఆవిర్భవించినాడే దున్నే వారికి భూమి కావాలని పార్టీ చెప్పడం జరిగినది నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోరకు ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు ఈనెల 26వ తేదీన పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా పార్టీ ప్రజాసంఘాలు విద్యార్థి యువజన కార్మికులు కర్షకులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయగలరుఈ కార్యక్రమంలో సీపీఐ జల్లా కార్యవర్గ సభ్యులు అరుణ్ కుమార్ చిలుక దేవిదాస్, కుంటాల రాములు, మెస్రం భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, కట్ట కృష్ణస్వామి, బత్తుల గంగారెడ్డి చంద్రమౌళి, అర్దాంగి రమేష్, గెడం కేశవ్ సిపిఐ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, గణపతి, వసంత్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామడుగు జాషువా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా సీనియర్ నాయకురాలు కట్ట సునీత ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు భబ్బై, రాజు పృద్వి ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు మాడవి గణేష్ రమేష్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఐ ఎన్ టి యు సి/ 327 సెక్షన్ ఏకగ్రీవ ఎన్నిక.

## గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా బచ్చలకూరి వెంకటేశ్వర్లు.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



ఈరోజు హుజూర్నగర్ నియోజకవర్గ విద్యుత్ సబ్ డివిజన్ మీటింగ్ జరిగింది. ఈ యొక్క మీటింగ్ లో గరిడేపల్లి మండల ఐఎన్టియుసి 327 సెక్షన్ మండల అధ్యక్షుడిగా బచ్చలకూరి వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలపై మరియు యూనియన్ బలంపేతంపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నా యొక్క ఎన్నికకు సహకరించిన కె.వి, సురేష్, ధర్మారావు ,రంగారావు, ఎన్ సైదులు, నాగరాజు, తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవాకార్యక్రమాలు....



**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు ,భవనాలు %డ% సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఏకైక తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి స్వర్గస్తులై నేటికీ 12 సంవత్సరాలు కావస్తోంది. తను మరణించి 12 సంవత్సరాలు గడిచినా ప్రతీక్ రెడ్డి మాత్రం నల్గొండ ప్రజల మనసుల్లో నుండి మాత్రం వెళ్ళలేదు.ఎందుకంటే ప్రతీక్ రెడ్డి మరణాంతరం కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఏర్పాటు చేసి ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలను ఆనాటి నుంచి నేటికీ నిరంతరం ఏదో ఒక రూపంలో కొనసాగిస్తున్నారు. పేద ప్రజలకు,బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య,వైద్యం ,ఉపాధి వంటి రంగాల్లో సహాయ పడుతున్నారు.ప్రతీక్ ఫౌండేషన్ సేవలు ఒక్క నల్గొండ జిల్లాకే పరిమితం కాకుండా ఈ సంవత్సరం మాత్రం అదిలాబాద్ జిల్లాలో కూడా మొదలయ్యాయి.ఈరోజు కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి గారి 12 వ వర్ధంతి సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వీరాభిమాని అయిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తుల అరుణ్ కుమార్ ( తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ) ఆదిలాబాద్ జిల్లాలో కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.తలమడుగు మండలంలోని ప్రముఖ సాయిలింగి వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్దులందరికీ బ్లాంకెట్లను పంపిణీ చేశారు.అలాగే సాయిలింగి గ్రామంలో గల ప్రైమరీ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవతరగతి లోపు విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు,పెన్నులు, పెన్సిల్లు,సాక్సులు తదితర సంబంధిత వస్తువులను పంపిణీ చేశారు.కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి మరణించి నేటికీ 12 సంవత్సరాలు గడుస్తున్నా కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం ఇలాగే కొనసాగిస్తూ పేద ప్రజలు %డ% బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి చిరస్మరణీయ స్థానం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి 12 వ వర్ధంతి సందర్భంగా కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు మొదటిసారి ఆదిలాబాద్ జిల్లాలో చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్‌ని కలిసిన. నిపాని గ్రామస్తులు



**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

అదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని నిపాని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. భీంపూర్ మండలంలోని పలు సమస్యలను నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్.చెప్పడం జరిగింది స్పందించిన అడే గజేందర్ భీంపూర్ మండలంలోని సమస్యలు అలాగే బోథ్ నియోజకవర్గ పలు సమస్యల గురించి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వివరిస్తానని చెప్పడం జరిగింది అలాగే ప్రభుత్వసంక్షేమ పథకాలు అన్నింటిని ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూడాలని సూచించారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

అదిలాబాద్/అక్షిత బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల విద్యా సంస్థలలో 2024 - 2005 విద్యా సంవత్సరానికి గానూ 4వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు ల ఆహ్వానం ప్రారంభమైందని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకావాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఇచ్చేడ ప్రధానాచార్యులు వినోద్ సౌధ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4 వతరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకునెందుకు అర్హులని అన్నాడు . గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లి దండ్రులు ఆదాయం 1,50,000 పట్టణ విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం 2,00000 లోపు ఉండాలని తెలిపారు. 2024 ఫిభ్రవరి 11న నిర్వహించే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు 100/- రుపాయల రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొవాలి అని ,మరిన్ని వివరాల కోసం సమీపంలోని ఏదైనా గురుకుల పాఠశాల, కళాశాలలను సందర్శించి తెలుసుకోవాలని అన్నారు.

# ఇచ్చోడ మండల వ్యాప్తంగా డిగ్రీ పరీక్షలో 22 మంది డిబార్

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడమండలం కేంద్రంలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో నేడు జరగిన డిగ్రీ ఒకటి. ఐదు వ సెమిస్టర్ పరీక్షలో ఇచ్చోడ మండల వ్యాప్తంగా 22 మంది డిబర్ అయినట్లు కాకతీయ యూనివర్సిటీ అధికారులు తెలిపారు.ఇచ్చోడ లో ఛత్రపతి డిగ్రీ కళాశాలలో 16మంది. సాయి సమంత్ డిగ్రీ కళాశాలలో నలుగురు. కాకతీయ డిగ్రీ కళాశాలలో ఇద్దరూ డిబార్ అయ్యారు.



# మాజీ గవర్నర్ కన్న పరశురాములు, కోఆర్డినేటర్ శ్రీరాం శ్రీనివాస్ కు ఎల్.సి. ఐ.ఎఫ్. చైర్మన్ మెడల్ పురస్కారం





**జనగామ, అక్షిత ప్రతినిధి:**



లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ లో ప్రతిష్టాత్మకమైన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ మెడల్ అవార్డు 320ఎఫ్ జిల్లా తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు, ఆయన క్యాబినెట్ లో ఎల్. సి. ఐ. ఎఫ్ విభాగం జిల్లా కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహించిన లయన్ శ్రీరాం శ్రీనివాస్ కు లభించాయి. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి బీభత్సాలు జరిగినా తక్షణ సహాయం అందించడమే కాక పర్మినెంట్ సేవా పథకాలకు నిధులు వితరణ చేసే ఎల్.సి.సి.ఎఫ్. సంస్థకు గత సంవత్సరం 320ఎఫ్ జిల్లా నుండి 45,135 అమెరికన్ డాలర్లు విరాళం సేకరించి అంతర్జాతీయ కేంద్రానికి పంపి జిల్లాలో చరిత్ర సృష్టించారు. గత ఏడు సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ఈ జిల్లాలో ఈ పాటి నిధులు సేకరించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇటీవల బాంగ్లాదేశ్ లోని ఢాకా నగరంలో జరిగిన ఇండియా సౌత్ ఆసియా మిడిల్ ఈస్ట్ దేశాల సమ్మేళనంలో ఎల్ సి ఐ ఎఫ్ సంస్థ ఇంటర్నేషనల్ చైర్మన్ బ్రియాన్ శిహాన్ 320మల్టిపుల్ జిల్లా ఛైర్మన్ తీగల మోహన్ రావు కు అందజేశారు. ఈ నెల 21న హైదారాబాద్ లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు కన్నా, శ్రీరాం శ్రీనివాస్ కు ప్రదానం చేస్తారు. గత లాయనిస్టిక్ సంవత్సరంలో జిల్లా క్లబ్ ల ద్వారా వందశాతం విరాళాల సేకరణ తో పాటు 41 మంది సభ్యుల నుండి వెయ్యి డాలర్ల చొప్పున విరాళాలు సేకరించి వారికి మెల్విన్ జోన్స్ ఫెల్లో సభ్యులు కావడానికి దోహద కారులైన కన్న పరశురాములు, శ్రీరాం శ్రీనివాస్ లకు అవార్డు లభించడం పట్ల ప్రస్తుత జిల్లా గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వర రావు, వైస్ జిల్లా గవర్నర్ లు కుందూరు వెంకట్ రెడ్డి, డా. చంద్రశేఖర్ ఆర్య, పలువురు పూర్వ జిల్లా గవర్నర్ లు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. అవార్డు గ్రహీతలు కన్న పరశురాములు లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ (వ్యవస్థాపక) అధ్యక్షుడు 1985 లో సంస్థలో చేరిన నాటినుండి క్షేత్ర స్థాయి నుండి జిల్లా గవర్నర్ గా పని చేసి ప్రస్తుతము మల్టిపుల్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ గా గత సంవత్సరం పని చేసి జిల్లా లో చరిత్ర సృష్టించిన శ్రీరాం శ్రీనివాస్ 2003లో లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం చార్టర్ సభ్యునిగా చేరిన నాటి నుండి అంచెలంచెలుగా క్లబ్ స్థాయి బాధ్యతలు నిర్వహించి 2019 లో రీజియన్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి, ప్రస్తుతము జిల్లా ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# స్టార్టప్‌ల రక్షణకు తీసుకున్న చర్యలేమిటీ... ?

**-స్టార్టప్ లకు ఇస్తున్న ప్రోత్సహాలేమిటీ ?**

**-లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లికితపూర్వకంగా ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

దేశంలో చాలా స్టార్టప్‌లు వివిధ కారణాల వల్ల సరిగా నిలదొక్కుకోలేకపోతున్నాయనేది వాస్తవమేనా? అలా అయితే అందుకు గల కారణాలను సవివరంగా రాష్ట్రాల వారీగా తెలియజేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీ నామ నాగేశ్వరరావు లోక్ సభలో బుధవారం స్టార్టప్ లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వాన్ని లికిత పూర్వకంగా ప్రశ్నించారు. గత ఐదేళ్లలో రాష్ట్రాలు యూటీల వారీగా దేశవ్యాప్తంగా పనిచేస్తున్న మూసివేయబడిన గుర్తింపు పొందిన స్టార్టప్‌ల వివరాలు వెల్లడించాలని నామ కోరారు.వివిధ రకాల ఒత్తిడిలో కొట్టుమిట్టాడుతున్న స్టార్టప్‌లను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా ? అని నిలదీశారు.చాలా కారణాలు వల్ల నేడు దేశంలో ఇబ్బడిముబ్బడిగా ప్రారంభమైన స్టార్టప్ లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుందని సమస్యలు నుంచి వాటిని గట్టెక్కించి ఆదుకునేందుకు ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటో వెల్లడించాలని నామ కేంద్రాన్ని నిలదీశారు. అసలు దేశంలో ఎన్ని స్టార్టప్ ఉన్నాయని ప్రశ్నించారు.ప్రస్తుతం వాటి పరిస్థితిని సభముందుంచాలని అన్నారు. ఈ విషయమై కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖా మంత్రి సోమ్ పర్కాష్ సమాధానం ఇస్తూ దేశంలో ఇన్నోవేషన్ ల బలోపేతం స్టార్టప్ ల ప్రోత్సాహం వాటి పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నెలకొల్పాలనే లక్ష్యంతో జనవరి 16, 2016లో స్టార్టప్ ఇండియా ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 2016లో 300కి పైగా ఉన్న స్టార్టప్ లు నేడు 1,14,902కి చేరుకున్నాయని చెప్పారు. దేశంలో గుర్తింపు పొందిన స్టార్టప్ లు 26, 360 దాకా ఉన్నాయని తెలిపారు. 2018లో తెలంగాణాలో గుర్తింపు పొందిన స్టార్టప్ లు 446 ఉంటే నేడు వాటి సంఖ్య 1792 దాకా ఉందన్నారు. ఇవి అత్యధికంగా మహారాష్ట్ర కర్ణాటక ఢిల్లీ ఉత్తరప్రదేశ్ గుజరాత్ తమిళనాడు లో ఉన్నాయన్నారు.ఎస్ఐఎస్ఎఫ్ఎస్ ఎఫ్ఎఫ్ఎస్ సి.జి.ఎస్ఎస్ తదితర పథకాల ద్వారా వాటిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో ఒక సలహా మండలిని కూడా ఏర్పాటు చేసి స్టార్టప్ లను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.వివిధ పథకాలు ద్వారా నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను రూపొందించామన్నారు. సులభతరమైన వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం వివిధ సంస్కరణలను అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారిబి. బిక్షపతి



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి బుధవారం 10వ తరగతి విద్యార్థులలు ఉపాధ్యాయులు కలిసి పదవ తరగతిలో ఈ ఏడాది మంచి ఫలితాలు తీసుకు రావడానికి సరిన ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని మరియు వారిపైన ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. అలాగే ఉన్నతి మరియు లక్ష్య కార్యక్రమాలను తగు మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలతో విద్యా బోధన ద్వార ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.డి. రఫీ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆకతాయిలకు అడ్డుకట్ట వేసేందుకు పాత బస్టాండులో పోలీస్ ఆవుట్ పోస్ట్ ఏర్పాటు

**-ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నిత్యం రద్దీగా వుండే పాత ఆర్టీసీ బస్టాండ్ లో పోలీస్ ఆవుట్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు.మద్యం మత్తులో ఆకతాయిలకు వాగ్వివాదాలు భౌతిక దాడుల వరకూ వెళుతున్నట్లు ఆసాంఘీక కార్యాకాలపాలు జరుపుతున్నట్లు ఫిర్యాదు వస్తున్నట్లు తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని నిందుతులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రతిరోజూ వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సుల కోసం వేచి వుండే ప్రయాణికులను ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్‌లో నిరంతరం పోలీస్ పహారా ఉంటుందని ప్రయాణికులకు అవసరమైన సహాయసహకారం అందిస్తామని ఏలాంటి ఆందోళన చేందవద్దని ఏసీపీ పెర్కొన్నారు. ముఖ్యంగా పండుగవేళ దొంగల కదలికలు లేకుండా ముందస్తుగానే బస్టాండ్ పరిసరాలలో పోలీసుల పర్యవేక్షణ వుంటుందని ప్రయాణికులను అప్రమత్తం చేస్తూ పోలీస్ పెట్రోలింగ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ స్వామి పాల్గొన్నారు.



# గిట్టుబాటు ధర రాకుంటే గోదాముల్లో నిల్వ చేసుకోవాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులయిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాకుంటే గోదాముల్లో నిల్వ చేసుకోవాలని ఐసిఎం రాజేంద్రనగర్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యాంకుమార్ కోరారు. బుధవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులకు వేర్ హౌసింగ్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం విక్రయించేందుకు వెళితే కనీస మద్దతు ధర కూడా రాకుండా ఉంటే వెంటనే గోదాముల్లో నిల్వ చేసుకోవాలని, గిట్టు బాటు ధర వస్తుందని నమ్మకం కల్గ గానే వెంటనే ధాన్యం అమ్మి లాభాలు పొందాలని కోరారు. నిల్వ చేసుకునేందుకు వేర్ హౌసింగ్ కార్పొరేషన్, సహకార సంఘాల గోదాములు ఉన్నాయని నిల్వ చేసుకుని లబ్ధి పొందాలని కోరారు. సమావేశంలో సంఘం అధ్యక్షుడు, డిసీసీబి డైరెక్టర్ బంట శ్రీనివాస్, వైస్ చైర్మన్ పి.వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాస, నాగరాజు, పి. రాములమ్మ, పి. వెంకట్ రెడ్డి, ఎం. సైదుల పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపాధి శిక్షణ పై అవగాహన

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో.. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో గల ఐకెపి కార్యాలయంలో .. ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో.. అదిలాబాద్ మండల దివ్యాంగులకు స్వయం ఉపాధి శిక్షణ పై అవగాహన సదస్సు మరియు మాదిగ దర్శక సూచన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన సుమారు 60 మంది దివ్యాంగ యువతి యువకులకు ఎస్బిఐ ఆర్.ఎస్. ఇ.టి. ఐ ఉట్నూర్ ద్వారా పది రోజులు వ్యాపార అభివృద్ధి నైపుణ్యత పై శిక్షణ ఇవ్వబడుతుందని అనంతరం సర్టిఫికెట్ జారీ చేస్తామని సంస్థ ప్రతినిధి టీ మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, వికలాంగుల శాఖ ఎఫ్ఆర్ఓ పోశెట్టి, జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు బౌనే నగేష్, దివ్యాంగుల ఆత్మీయ సమితి అధ్యక్షులు చాందావార్ రాకేష్, ఆర్ఎస్ఈటిఐ ప్రతినిధి మల్లయ్య, క్యాడర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి షిండే ప్రమోద్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో బీఆర్ఎస్ యువనేత సిద్దార్థ

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

వేములపల్లి గ్రామానికి చెందిన చల్లా లింగయ్య కుమారుడు చల్లా నరసింహ వివాహం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలో యువనేత, ఎస్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. సిద్దార్థ వెంట సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, లిఫ్ట్ చైర్మన్ అనిరెడ్డి శేఖర్ రెడ్డి, ఉగ్గే మునీశ్వర్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.



# జనగామ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ మున్సిపాలిటీ పరిధిలోని జరుగుతున్న పనులను జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్ బుధవారం బృహత్ పట్టణ ప్రకృతి వణాన్ని ( బిపివి) , డంపింగ్ యార్డ్ లో బయోమైనింగ్ పనులను , రాంనగర్లో మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని(ఎఫ్ ఎస్ టి పి) ఫిల్టర్ బెడ్లోని నీటి శుద్ధి కేంద్రాన్ని , నిర్మాణంలో వున్న మోడల్ వెజ్-నాన్వెజ్ మార్కెట్ యార్డు నిర్మాన పనులను , స్మశాన వాటిక ప్రాంతాలను ఇంచార్జ్ మున్సిపాలిటీ కమీషనర్ చంద్రమౌళి తో కలిసి అదనపు కలెక్టర్ ప్రాంతాలలో పర్యటించి పరిశీలించారు.అనంతరం నెల్లుట్ల ప్రాంతంలోని మురికి నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించుటకు గాను స్థలాన్ని పరిశీలించారు. జరుగుతున్న పనులు పురోగతి , వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నట్టె వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పనులలో జాప్యం జరుగకుండా చూడాలని,పనులను వేగవంతం చేసి, క్రమం తప్పకుండా నిర్మాణాలు చేపట్టి, నిర్ధేశించిన సమయంలోపు పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఏఇ మహిపాల్, శానిటరీ





ఇన్స్ స్పెక్టర్ మధు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తమ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుతుంది- మంత్రి అనసూయ (సీతక్క)

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుతుందని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయం క్రిష్టియన్ ఎంప్లాయిస్ అసోసియన్ ఆధ్వర్యంలో బుధవారం సచివాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... లోక రక్షకుడైన ఏసుక్రిస్తు జన్మదినాన్ని క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా ఎంతో సంతోషంగా, ఆనందంగా జరుపుకునే పండుగని అన్నారు. విద్య వైద్యరంగాలలో కొనియాడదగిన సేవలను క్రైస్తవులు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో క్రైస్తవులకు రక్షణ కల్పిస్తామని, ప్రజలందరూ, శాంతి, సోదరభావంతో మెలగాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఎడ్వర్డ్ విలియమ్స్ క్రిస్ట్ మస్ కేక్ ను కట్ చేశారు. అనంతరం విలియమ్స్ మాట్లాడుతూ... పాపములను క్షమించడానికి ఏసు ఈ లోకంలో అవతరించాడని అన్నారు. దేవుని ప్రేమను ఎలా పొందాలి, పంచుకోవాలనే అంశాలపై తెలియజేశారు. క్రిస్మస్ పండగ విశిష్టతనూ వివరించారు. ఏసు ప్రభువు బోధించిన శాంతి సూత్రములను ప్రజలందరూ ఆచరించలని కోరారు. ప్రోటోకాల్ డైరెక్టర్ అరవిందర్ సింగ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి విజయకుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. సెక్రటేరియట్ చర్చ్ క్వయర్, సభ్యులు, మ్యూజిక్ డైరెక్టర్ పిజెడి కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పాటలు ఆలపించారు. సెక్రెటేరియట్ ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియోషన్ వైస్ ప్రెసిడెంట్ చిట్టిబాబు అధ్యక్షత వహించగా, ప్రెసిడెంట్ లాల్ బహదూర్ శాస్త్రి వందన సమర్పణ చేశారు. అసోసియోషన్ సభ్యులు సువర్ణరాజు, శశిభూషన్, ప్రేమలీల, దేవరాజు, విక్రమ్, మనోరమ, స్వామినాథన్, వసంత్ విప్లవ్, జేకబ్ రాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రికార్డుల తనిఖీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ పంచాయతీలో బుధవారం రికార్డుల తనిఖీకు వచ్చిన మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్ కు 9వ వార్డ్ సభ్యులు చల్లా ధర్మవతి 2020-21, 2021-22 సంవత్సరంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అందులో భాగంగా సమాచార హక్కు చట్టం ద్వారా జిల్లా ఆడిట్ అధికారి నుండి అధికారికంగా తీసుకున్న సుమారు 20 లక్షల రూపాయల పంచాయతీ నిధుల దుర్వినియోగంకు సంబంధించిన పూర్తి ఆధారాలతో కూడిన ఆడిట్ రిపోర్ట్ డివిజనల్ పంచాయతీ అధికారికి అందజేశారు. గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని తన అధికారాన్ని అడ్డు పెట్టుకొని జెసిబితో 400 గజాల స్థలాన్ని చదును చేసి తన చుట్టాల పేరుతో రివిజన్ రికార్డులో నమోదు చేసి ధ్రువీకరణ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఆ భూమిని గత కొద్దిరోజుల క్రితం సుమారు 14 లక్షల రూపాయలకి అమ్మడం జరిగిందని, అతని అవినీతి అక్రమాలపై కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేస్తామని ధర్మావతి తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అవినీతి, పాల్పడిన అవంతిపురం గత పంచాయతీ కార్యదర్శి మదన్మోహన్ పై క్షేత్రస్థాయి విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆస్తిని, ప్రజాధనాన్ని అతని నుండి రికవరీ చేయాలని కోరారు.

**సిబ్బంది జీతాలు స్వాహా చేశాడని డీఎల్పిఓకు ఫిర్యాదు...**

అవంతిపురం గ్రామ పంచాయతీలో రికార్డు ఇన్స్పెక్షన్ కు వచ్చిన డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్ కు గ్రామ పంచాయతీ సిబ్బంది 2021-22 సంవత్సరంలో 4 నెలల జీతం గత పంచాయతీ కార్యదర్శి మదన్ మోహన్ సొంత అకౌంటులో వేసుకొని తమకు జీతం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం దక్కలేదని తెలుపుతూ డివిజనల్ పంచాయతీ అధికారికి అవంతిపురం గత పంచాయతీ కార్యదర్శి పులి మదన్మోహన్ పై క్షేత్రస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

